Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 180 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 24-07-2025 పేజీలు :12 వెల :2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.



## ప్రేమ్ ఉపాధ్యాయ్‌డుతోనే డ్రగ్స్ ముఠా పట్టివేత

**- సివి ఆనంద్**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టురట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని, డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు.

# సడక్ సే సంసద్ తక్

హైదరాబాద్: రాష్ట్రంలోని వెనుకబడి తరగతులు(బిసి)లకు విద్య, ఉ ద్యోగ రంగాలు, స్థానిక సంస్థల్లో 42 శా తం మేరకు రిజర్వేషన్లు అమలు చేసే దిశ గా కార్యాచరణ రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. వీటి కోసం "సడక్ సే సంసద్ తక్" దిశగా పోరాడుతామన్నారు. ఈ అంశంపై గురువారం లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నా యకుడు మల్లికార్జున్ ఖర్గేలను కలిసి బిసి రిజర్వేషన్ల అమలుకు కార్యాచరణ రూ పొందించుకుంటామన్నారు. అవసరమైతే కాంగ్రెస్ మిత్రపక్షాలను ఏకం చేసి కేం ద్రంపై ఒత్తి తీసుకువస్తామన్నారు. బుధవారం ఉదయం ఢిల్లీకి చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి సాయంత్రం ఎంపీలతో కలి సి మీడియా సమావేశం నిర్వహించారు.





- బిసిలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ వ్యూహం
- అసెంబ్లీలో మద్దతిచ్చి కేంద్రంలో అడ్డుకుంటున్న బిజెపి బిజెపి నేతలది వితండవాదం
- మతం ప్రాతిపదికన మేం రిజర్వేషన్లు ఇవ్వడం లేదు
- సామాజిక, ఆర్థిక వెనుకబాటే ప్రాతిపదిక దమ్ముంటే ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేయాలి
- ఇడబ్లుఎస్ రిజర్వేషన్లను పార్లమెంట్ ఆమోదించిన నాడే 50% పరిమితి తొలగిపోయింది

. ప్రధానంగా బిసి రిజర్వేషన్ల అమలుపై త మ పార్టీ పెద్దలతో చర్చించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు తెలంగాణలో ని ర్వహించిన కులగణనకు సంబంధించి పవ ర్ పాయింట్ ప్రజెంటేషన్(పిపిపి) ఇస్తామన్నారు. బిజెపి నాయకులు రాష్ట్రంలో ఒకతీరుగా, కేంద్రంలో మరొక తీరుగా వ్యవహరిస్తున్నారని సిఎం మండిపడ్డారు. బిసి రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చిన బిజెపి కేంద్రంలో తిరిగి వారే అడ్డుకునే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బిసి రిజర్వేషన్లను ఏవిధంగానైనా సరే అడ్డుకోవాలన్న దురుద్దేశ్యం వారిలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తమ ప్రభుత్వం శాసనసభ బిసి రిజర్వేషన్లపై రెండు తీర్మానాలను ఆమోదించి కేంద్రానికి పంపించిందని, అయితే కేంద్ర వాటిని ఆమోదించకుండా తాత్సారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు యాభై శాతం పరిమితి మించకూడదనే పరిమితికి ఎప్పుడో కాలం చెల్లిందన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పది శాతం ఎప్పుడైతే పార్లమెంటులో ఆమోదించిందో అప్పటి నుంచే పరిమితి తొలిగి 60 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని తెలిపారు. జనగణనలో కులగణన చేర్చాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని తెలిపారు. తమను చూశాకే కేంద్రం జనగణన చేపట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ దేశ ప్రజలకు హామీని తెలంగాణలో తమ ప్రభుత్వం అమలుచేసి చూపించిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఒక కార్యాచరణ తీసుకున్నామని, అందుకు ప్రతిపక్ష నేతలను, ఇండియా కూటమి నేతలను కలుస్తామని సిఎం చెప్పారు. దశాబ్దాలుగా అణిచివేతకు గురవుతున్న బిసిలకు మేలు చేయాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు నెల

మిగతా 2లో



## డబుల్ బెడ్రూం మోసగాడు హరిబాబు ను అరెస్ట్ చేసిన జీడిమెట్ల పోలీసులు...

సత్యమేవ జయతే, జూలై 23, కుత్బుల్లాపూర్ ప్రతినిధి: బాలనగర్ డిసిపి కార్యాలయంలో బుధవారం ఏసీపీ పి.నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ...జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరినగర్ అధ్యక్షుడు తైలం రమేష్ అనే వ్యక్తి తేది:- 14/07/2025 రోజున జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి బోడిమిశెట్టి హరిబాబుపై ఫిర్యాదు చేశాడని తెలిపారు. పిర్యాదు వివరాల్లోకి వెళితే...కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హరిబాబు అనే వ్యక్తి (ఫిర్యాదు దారుడైన) తైలం.రమేష్ కి ప్రభుత్వ గృహనిర్మాణ పథకం క్రింద డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చి ఒక లక్ష రూపాయలు తీసుకున్నాడనీ, తనకు ఇల్లు ఇప్పించకపోగా, తిరిగి తన డబ్బులు తనకు ఇవ్వకుండా మోసం చేశాడని ఫిర్యాదుదారుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడన్నారు. తనలాగే మరో 83 మంది వ్యక్తులు కూడా ఇదే విధంగా హరిబాబు చేతిలో మోసపోయారనీ, ఒక్కొక్కరు దాదాపు లక్ష రూపాయలు చెల్లించారని పిర్యాదులో పేర్కొన్నాడన్నారు. హరిబాబు బాధితులనుండి తీసికున్న సుమారు రూ. 84 లక్షల డబ్బుతో కుత్బుల్లాపూర్‌లోని భూమ్ రెడ్డి నగర్ కాలనీలో ఇల్లు నిర్మించుకుని ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నాడని కూడా ఆరోపించాడన్నారు. ఫిర్యాదులోని విషయం ఆధారంగా, జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో తగిన చట్ట సెక్షన్ల క్రింద హరిబాబు పై కేసు నమోదు చేయబడిందని పేర్కొన్నారు. జీడిమెట్ల స్టేషన్ సీఐ గడ్డం.మల్లేష్ ఆధ్వర్యంలో కేసుకు సంబందించినదర్యాప్తులో భాగంగా ఎనిమిది మంది బాధితుల వాంగ్మూలాలను నమోదు చేశామని తెలిపారు. సంబంధిత వీడియో ఆధారాలను సేకరించగా వాటిలో ఒక బాధితుడు హరిబాబుకు డబ్బును అందజేసే దృశ్యాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. కాబట్టి నిందితుడు హరిబాబును బుధవారం అరెస్టు చేశామనీ, నేరం చేయడానికి హరిబాబు ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు జరుగుతోందని ఏసీపీ వెల్లడించారు.

# స్థానిక సమరం ప్రీఫైనల్



హైదరాబాద్: రాబోయే అ సెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌లో టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిర్పూర్

మిగతా 2లో

## ఉచిత ప్రయాణంతో రూ.6వేల కోట్ల ఆదా

- మహాలక్ష్మి సంబురాల్లో డిప్యూటీసిఎం భట్టి
- కోటి మంది మహిళలనుకోటీశ్వరులను చేయడమే మాలక్షమని స్పష్టీకరణ
- మహిళలకువడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తామనిప్రకటన
- మహాలక్ష్మితో ఆర్‌టిసిలాభాలబాట పట్టిందని వ్యాఖ్య



రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మ హిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి, రూ. 6680 కోట్లు ఆదా చేసుకు న్నారని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎంజీబీఎస్‌లో నిర్వహించిన కా ర్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి, రవా ణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

## హైదరాబాద్‌లో భారీ వర్షం.. హైఅలెర్ట్



రంగారెడ్డి: హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షం కురుస్తోంది. దీంతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో ఐఎండి హైఅలెర్ట్ ప్రకటించింది. నగర వాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు చేశారు. బుధవారం ఉదయం నగరంలోని పలుచోట్ల వాన పడుతోంది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేయడంతో పాటు మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, సనత్ నగర్, అమీర్ పేట్, పంజాగుట్ట, బేగంపేట్, సికింద్రాబాద్, ఆల్వాల్,

మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర్‌పై 29న పార్లమెంట్‌లో చర్చ

పార్లమెంట్ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా,

మిగతా 2లో

## ట్రంప్ 25 సార్లు అన్నారు : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. " కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు

మిగతా 2లో

# విశాఖలో మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు

కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి.

2. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి.

3. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి.

4. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి.

**సిఫీ :** సిఫీ టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.

**సత్వా :** సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది.

**బీవీఎం :** కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హొటల్స్, ఐటీ పార్క్ల నిర్మాణంలో అనుభవం ఉంది.

**ఏఎన్ఎస్ఆర్ :** ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది.

**113 ప్రాజెక్టులు, రూ.5,94,454 కోట్ల పెట్టుబడులు :** కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీలో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# సడక్ సే సంసద్ తక్

రోజుల్లోగా రిజర్వేషన్లు ఖరారు చేసి తొంబై రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై జాతీయ స్థాయిలో బిజెపి ప్రభుత్వాన్ని, ఎన్డీఏ కూటమిని నిలదీయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీలో బిజెపి కూడా ఏకగ్రీవ తీర్మాణానికి మద్దతు ఇచ్చిందని, బిజెపి కొత్త అధ్యక్షుడు రామచంద్రరావు మాత్రం తాజాగా వితండవాదం చేస్తున్నారని విమర్శించారు. బిసిలకు రిజర్వేషన్లు అని హామీ ఇచ్చిన వారే అమలుచేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వాదిస్తున్నారని, బిజెపి వాళ్లకు, కాంగ్రెస్ వాళ్లకు వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా అని ఆయన నిలదీశారు. బిసి రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగిస్తేనే తాము మద్దతిస్తామని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. అయితే బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈబిసిలకు కల్పించిన రిజర్వేషన్లలో ముస్లిం కులాలు లేవా అని సిఎం సూటిగా ప్రశ్నించారు. రిజర్వేషన్ల ఎప్పుడూ మతాల ప్రాతిపదికన ఉండవని, వాటిని సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా ఉంటాయని గుర్తుచేశారు. ఈ ప్రాతిపదిక మేరకే బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర ల్లో ఎప్పటి నుంచో రిజర్వేషన్లు అమలు అవుతున్నాయన్నారు. బిజెపి మూలాలు ఉన్న ఉన్న రాష్ట్రాలు, ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం మహారాష్ట్రలో ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రాష్ట్రంలో గుజరాత్ లో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర ప్రదేశ్‌లో వారి రిజర్వేషన్ల తొలగించిన తర్వాత మమ్ముల్ని ప్రశ్నించండి అని ఆపార్టీ నేతలను ముఖ్యమంత్రి నిలదీశారు. ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన అమిత్ షాను బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తుందా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. వితండవాదం చేస్తే తెలంగాణలో బిజెపిని ప్రజలు రాష్ట్రం నుంచి పూర్తిగా తుడిచివేస్తారన్నారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై ఎవ్వరికీ ఎలాంటి అనుమానాలు లేవని, బిసి రిజర్వేషన్లు అడ్డుకునే వారికే అనుమానాలు ఉన్నాయని సిఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వేలు మొత్తాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ చేశామని, వ్యక్తుల సమాచారాన్ని బహిరంగ పరచకూడదు నిబంధన మేరకు వాటిని పబ్లిక్ డొమెన్‌లో పెట్టడంలేదని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై ఎక్స్‌పర్ట్ కమిటిని నియమించామని, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఈ కమిటీ తమ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ నివేదికను మంత్రివర్గ సమావేశంలో ఆమోదించి శాసనసభలో ప్రవేశపెట్టి చర్చిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే ప్రకారం బిసిలు 56.4 శాతం, ఎస్సీలు 17.45 శాతం, ఎస్టీలు 10.08 శాతం, ఓసిలు 10.09 శాతం ఉండగా, 3.09 శాతం ప్రజలు మాకు ఏ కులం లేదు అని వెల్లడించారని సిఎం వివరించారు.

ఇద్దరు పిల్లల నిబంధన తొలగించే యోచనస్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు సంతానం కలిగిన వారు మాత్రమే పోటీకి అర్హులని ప్రస్తుతం ఉన్న నిబంధనను తొలగించాలని యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వానికి వెనుకబాటు తనమే రిజర్వేషన్లకు ప్రాతిపదిక తప్ప మతం కాదు అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బిసిల్లో ఎ,బి,సి,డి గ్రూప్‌లతో పాటు ఈ గ్రూప్ అనేది వెనుకబాటు తనానికి సంబంధించిన రిజర్వేషన్ మాత్రమేనని తెలిపారు. అందులో ముస్లింలలో అట్టడుగువర్గాలకు చెందిన దూదేకుల కులస్తులకు రిజర్వేషన్లు ఉన్నాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని 87 కులాల్లో 38 ముస్లిం ఉప కులాలు రిజర్వేషన్లు పొందుతున్నాయని, యుపి లో 5 ముస్లిం ఉప కులాలు, గుజరాత్‌లో 28 ఉపకులాలు రిజర్వేషన్లు పొందుతున్నారని, వీటిని బీహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లు అనుభవిస్తున్న మాట వాస్తవం కాదా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.బిసి రిజర్వేషన్ల వ్యక్తి ప్రభుత్వ అమలు చేయకుంటే మాకు పూర్వాగం ఉందని సిఎం అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలపై ప్రధానితోనే రైతులకు క్షమాపణ చెప్పించామని, తెలంగాణలో కులగణన విజయవంతంగా పూర్తిచేస్తే గతంలో కేంద్రం కులగణన చేయమన్నారు, ఇప్పుడు చేస్తామని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని సిఎం గుర్తుచేశారు. ఫిబ్రవరి 14న సోషల్ జస్టిస్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు.బిసి రిజర్వేషన్ల వ్యక్తి కోసం కాదని, జాతి కోసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం నిరాకరిస్తే విపక్షాలను ఏకం చేసి లోక్ సభ, రాజ్యసభలో ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యాచరణను రూపొందిస్తామన్నారు. మండల్ కమిషన్ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, దేశంలో 1931లో కులాల సర్వే జరిగిందని, ఆతర్వాత వాటిని చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వచ్చే రోజుల్లో కేంద్రానికి ఎలాంటి జవాబు చెప్పాలో మాకు తెలుసునన్నారు. ఓబిసి రిజర్వేషన్లకు 2029 లోక్ సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్ కానున్నాయని ఆయన అభివర్ణించారు.

రాష్ట్రంలో రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేస్తూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని బిసిలకు ద్రోహం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2018 సంవత్సరంలో రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తూ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారని, దానిని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపించినట్లు తెలిపారు. తొంబై రోజుల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపధ్యంలో ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చిందన్నారు. ఆర్డినెన్స్, విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లకు వివాదం, చిక్కు లేదు అని సిఎం స్పష్టం చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల ఖరారు అయ్యాక, సబ్ కాస్ట్ రిజర్వేషన్లు ఖరారు చేస్తామని సిఎం వివరించారు. ఆర్డినెన్స్ విషయంపై గవర్నర్ వివరణ అడిగారు, దానికి సమాధానం ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షానికి నాయకుడు లేడు, ఆయన పిల్లలకు(కెసిఆర్) కోతికి కొబ్బరి చిప్పలు దొరికినట్లు ఎగురుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాను చెడిన కోతి వనమల్లా చెడుతుందన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారశైలి ఉందని విమర్శించారు.ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ రాజీనామా వివాదకరమని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖాళీ అయిన ఈ పదవిని దక్షిణాది వ్యక్తికి ఇవ్వాలని కోరారు. దక్షిణాది నుంచి వెంకయ్యనాయుడుకు రాష్ట్రపతి ఇవ్వకుండా అన్యాయం చేశారని, ఇప్పుడు హర్యాన గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ తొలగించారు. గతంలో దత్తాత్రేయను తొలగించి కిషన్ రెడ్డికి కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. అలాగే బిసి సామాజికవర్గానికి చెందిన బండి సంజయ్ ను తొలగించి ఓసి అయిన రామచంద్రరావు కు పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చి బిజెపి బిసి వ్యతిరేక పార్టీగా మారిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బిసిల పట్ల బిజెపి కుట్ర లను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. దేశంలో హిందీ తర్వాత తెలుగు భాష మాట్లాడే ప్రజలు ఎక్కువ మంది ఉన్నారని, దక్షిణాది నుంచి తెలుగువారైన మంచి వ్యక్తి, సీనియర్ నాయకుడు దత్తాత్రేయకు ఉపరాష్ట్ర పతి ఇవ్వాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇది తాను ఇండియా పక్షాన చేయడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని తాను కోరుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో బిసిలకు బిజెపి చేసిన అన్యాయాన్ని దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవించాలని ప్రధానిని కోరుతున్నానని తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ అంశంపై సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కీలకవ్యాఖ్యలు చేశారు. ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత మీడియాతో ఆయన చిట్ చాట్ చేస్తూ ఫోన్ ట్యాపింగ్ ద్వారా కుటుంబసభ్యుల సంభాషణలు కూడా విన్నారని, సొంత కుటుంబసభ్యుల ఫోన్లే ట్యాప్ చేసి వినాల్సి వస్తే అంతకంటే సూసైడ్ చేసుకోవడం మంచిదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ కాదని, కానీ లీగల్‌గా పర్మిషన్ తీసుకుని చేయాల్సి ఉంటుందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై మొట్ట మొదటి సారిగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అని సిఎం గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతుందని, దీని కోసం సిట్ ఏర్పాటు చేశానని, విచారణ వారు చేస్తున్నారే తప్ప వారికి తాను డిక్టేట్ చేయడంలేదన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ కాలేదనే అనుకుంటున్నా%ఒక వేళ ట్యాప్ చేసినట్లయితే విచారణకు తనను కూడా పిలిచేవారని, వారు పిలిస్తే విచారణకు హాజరవుతానని తెలిపారు. సెంట్రల్ పర్సిటీ భూములను తాను తాకట్టు పెట్టలేదన్నారు. కెసిఆర్ కూతురు కవిత పంచాయితీ అంతా ఆస్తుల, అధికారానికి సంబంధించిందేనని తోసిపుచ్చారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు సుప్రీం కోర్టు సలహా మాత్రమే ఇవ్వొచ్చని, ఆదేశించలేదని తెలిపారు.

# స్థానిక సమరం ప్రీఫైనల్

* చెం దిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ అర్షద్ హుస్సేన్, మాజీ కౌటాల ఎంపిపి బుసార్కర్ విశ్వనాథ్,రత్నం సోమయ్య మాజీ సర్పంచ్ తాటినగర్, లు,బసార్కర్ అశోక్ మాజీ ఎంపిటిసి కౌటాల,బెజ్జూర్ మండలం నుండి బారే కుల సంఘం నాయకులు కావడె నందయ్య,మదిరాజ్ సంఘం నాయకులు పాకాల బిక్షం,గుమ్మల బాలయ్య,ఆదివాసి నాయకులు ఎన్న శ్రీహరి ఇతర వందలాది మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.త్వరలోనే ప్రవీణ్ కుమార్ అధ్యర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం వస్తానని, బహిరంగ సభ నిర్వహించుకుందామని కెటిఆర్ వాటితో అన్నారు. రెండు నియోజకవర్గాల నుంచి బిఆర్ఎస్‌లో చేరిన వారిని ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎనిరేతన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లు అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని కేటీఆర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలుచేయని కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విపరీతమైన కోపం, అసంతృప్తి ఉన్నాయని, ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టు రేవంత్ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ లో చేరిన అనంతరం వారిని ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ గెలిచిన తరువాత కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా సెట్ రైట్ అవుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిలుగా గెలవండి మిమ్మల్ని ఏ అధికారి వేధించదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుందని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయమని, అటు ప్రభుత్వాన్ని ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటామని కెటిఆర్ వివరించారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు చేసి సరిగా చెప్పుకోలేకపోయామని అన్నారు. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజ్ వస్తుందని కలలో కూడా ఎవరు అనుకోలేదని, కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారని గుర్తు చేశారు. పెన్షన్లు రూ.2000 అవుతాయని, రైతు బంధు ఠంచన్ గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసీఆర్ కిట్ ఇస్తామని ఎవరు అనుకోలేదు, కానీ అవన్నీ చేసి చూపించాము, అయితే వాటిని మాత్రం సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు రూ.300 కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుండడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కానీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు రూ.3000 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చారని, కానీ ఏనాడు దాన్ని గొప్ప పనిలాగా చెప్పుకోలేదని తెలిపారు.

పింఛన్‌దారులు ఒక్కొక్కరికి రూ.40 వేలు రేవంత్‌రెడ్డి బాకీ పడ్డారు ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని కెటిఆర్ విమర్శించారు. పింఛన్ తీసుకునే పెద్దమనుషులు ఒక్కొక్కరికి రేవంత్ రెడ్డి రూ.40 వేలు చొప్పున బాకీ ఉన్నాడని అన్నారు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు రూ.2500 ఇవ్వాల్సింది ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి రూ.50 వేల బాకీ ఉన్నాడని అన్నారు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ కార్డులు ఇచ్చి ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారని ధ్వజమెత్తారు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు పాలన చేతగాక, సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్ ను నిందిస్తున్నాడని ఆరోపించారు.

# ఉచిత ప్రయాణంతో రూ.6వేల కోట్ల ఆదా

నిర్వహించిన కార్యక్రమంలో మంత్రుల చేతుల మీదుగా పలువురు ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందిని ఘ నంగా సత్కరించారు. మహాలక్ష్మి పథకంతో టిజిఎస్ ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్‌కు రూ.6, 680 కోట్లకు సం బంధించిన చెక్కును డిప్యూటీ సిఎం ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్‌కు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో సంబరాలు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని మహిళలు స్థల చదువుల కోసం, దేవాలయాల సందర్శన, నగరా ల్లో ఉద్యోగం వంటి పనుల కోసం ఆర్టీసీ సేవలను మహాలక్ష్మి పథకం ద్వారా ఉపయోగించుకుని, ఆర్థికంగా ప్రయోజనం పొందారని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. ఆర్టీసీ మునిగిపోయే పడవ అని, ఆ రోజు అన్నారని, ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి నిలదొక్కుకుం టుందని డిప్యూటీ సిఎం వివరించారు. 200 కోట్ల ప్రయాణాలకు అయిన ఖర్చు రూ.6,680 కోట్ల ఆడబిడ్డల పక్షాన ఆర్టీసీకి రా ష్ట్ర ప్రభుత్వమే ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. భవిష్యత్‌లోనూ ఆడబిడ్డల ఆర్టీసీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆర్టీసీలో రవా ణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్త విధానాలు తీసుకు వస్తుండడంతో ఆర్టీసీ ఆదాయం పెరిగిందని, ఇప్పుడే మా ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత ఆర్టీసీ 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో ఆర్టీసీ పథకం ద్వారా ఆక్యుపెన్సీ రేషియో 60 శాతం కాగా మహాలక్ష్మి పథకం ద్వారా ఆక్యుపెన్సీ రేషియో 97 శాతానికి పెరిగిందన్నారు. మహాలక్ష్మిపథకానికి ముందు ఆర్టీసీలో 45 లక్షల మంది ప్రయాణిస్తే, ఇప్పుడు ఆ సంఖ్య 65 లక్షలకు చేరిందని తెలిపారు.రాష్ట్ర రాజధానిని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు డీజిల్ బస్సులను నగరం బయటకు దశల వారీగా తరలిస్తుండటంతో పాటు నగరంలో గల 11 శాతం బ్యాటరీ బస్సులను జత చేయడం జరిగిం దని, ఇప్పటికే 3వేల బ్యాటరీ బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు డిప్యూటీ సిఎం వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు వారికి వడ్డీ లేని రుణాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం.. హైఅలెర్ట్

మియాపూర్, లింగంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, అబిడ్స్, కోఠి, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, హయత్ నగర్, ఉప్పల్, హబ్సిగూడ, తార్నాక తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. దీంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. పలు ప్రాంతాలలో రోడ్లపై నీళ్లు నిలవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు ముందుకు కదలలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రంగంలోకి దిగిన జిహెచ్ ఎంసి సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఐటి ఎంప్లాయిస్ కు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని కంపెనీలకు పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.

# ట్రంప్ 25 సార్లు అన్నారు : రాహుల్ గాంధీ

అది వాస్తవం. " అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

**మరోసారి ట్రంప్ నోట అదే మాట ..**

భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# ఆపరేషన్ సిందూర్‌పై 29న పార్లమెంట్‌లో చర్చ

ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంతో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీనికి ప్రతిగా పాకిస్తాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణులు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది.

అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటున్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోదీ సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# అస్తవ్యస్తం

పది రైతులు నాట్లు వేసుకున్న సమయంలో ఒక్కసారిగా భారీ వర్షంతో పంట నీట మునగ డంతో రైతన్నల పరిస్థితి వర్ణనాతీతమయ్యాగా, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, కామారెడ్డి, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలలో భారీ వర్షానికి ప్రజానీకం పలు అవస్థల పాలయ్యారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం దూప్‌సింగ్ తాండకు వెళ్లే వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ధూప్‌సింగ్ తాండ నుండి హవేలిఘన్‌పూర్ మండల కేంద్రానికి రాకపోకలు స్తంభించాయి. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్ది కుంట చెరువు నిండి మత్తడి పడుతుంది. ఈ వరదలకు వేసిన వరి పంటలు నీట మునిగాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామానికి చెందిన లకావత్ నాజ నాయక్ పూరి గుడిసె ఇల్లు గోడ కూలింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్, మండల పరిధి లోని పామెన, చన్‌వెల్లి, ఇబ్రహీంపల్లి, ఖానాపూర్, రేగడిఘనాపూర్, దేవరంపల్లి గ్రామాల్లో భారీగా వర్షం కురిసింది. దేవరంపల్లి వాగు పొంగి పొర్లింది. దేవరం పల్లితో పాటు పెబ్బాద్‌మండలం తాళ్లపల్లి మీదుగా వెళ్లే ఈసి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన కురిసిన వర్షానికి మూసీ వాగు పరవాలు తొక్కుతూ హిమాయత్ సాగర్ లోకి భారీగా నీరు చేరుతోంది. కారు మునిగిపోగా ఖమ్మం జిల్లా కారేపల్లి మండల వ్యవసాయశాఖ అధికారికి త్రుటిలో ప్రమాదం తప్పింది. వేంసూ రు మండల పరిధిలోని మర్లపాడులోని అంబేద్కర్ నగర్ కాలనీలో మంగళ వారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కంచర్ల గిరిబాబు అనే వ్యక్తికి చెందిన ఇల్లు ముంపునకు గురైంది. భారీ వర్షంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంలోని పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సమత్ భట్టు పల్లి గ్రామపంచాయితీ పరిధిలోని బూడిద వాగు బ్రిడ్జి కోతకు గురైంది. పినపాకలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని అనేక రహదారులు, పలు ఇళ్లు, పంట పొలాలు నీట మునిగాయి. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానపల్లి మండలంలో కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దిందా, శివపెల్లి, బాబా సాగర్, నాయకపుగూడ గ్రామాల సమీపంలోని వాగులు ఉధృతం గా ప్రవహించి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.గత వారం రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ద్రోణి అల్పపీడనంగా బలపడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా, ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని, గంట కు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దీంతో పాటు మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## సుప్రీంకోర్టుకు ప్రభాకర్‌రావు

%తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో మలుపు చోటు చేసుకుంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన అధికారులు తనను వేధిస్తున్నారని సిబిఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుసుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తనను ప్రతి రోజూ విచారణకు పిలుస్తూ తనను వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. తనకు సుప్రీంకోర్టు ఇచ్చిన వెసులుబాటును విచారణ పేరుతో తొలగిస్తున్నారని ప్రభాకర్ రావు పిటిషన్ వేశారు. మరోవైపు ప్రభాకర్ రావుకి ఇచ్చిన రిలీఫ్ కొట్టివేయాలంటూ సిట్ అధికారులు కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణకు సహకరించక పోయినందునే వరసగా పిలవాల్సి వచ్చిందని వారు పిటిషన్ లో వివరించారు. ఇరు వర్గాల పిటిషన్లను స్వీకరించిన సుప్రీంకోర్టు కేసు విచారణ ఆగస్టు 4వ తేదీకి వాయిదా సుప్రీంకోర్టు వేసింది. ఇదిలా ఉండగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ప్రభాకర్‌రావు గత జులై 15 న మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. డిసిపి విజయకుమార్, ఎసిపి వెంకటగిరి ఆయనను సుమారు ఎనిమిదిన్నర గంటల పాటు విచారించారు.రాత్రి 7.30 సమయంలో సిట్ కార్యాలయం నుంచి పంపించారు. ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి మోసపూరిత విధానంతో 618 మంది వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసిన విషయంలో ప్రభాకర్‌రావును సిట్ అధికారులు నిశితంగా విచారించారు. "నక్సల్స్ సమాచారం కోసమంటూ, మావోయిస్టులతో సంబంధం లేని రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, పారిశ్రామిక వేత్తలు, సెలబ్రిటీల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేయించారు? మీరు అలా చేయడానికి కారణం ఏమిటీ?.. అది మీ సొంత నిర్ణయమా? లేక ఎవరైనా ఆదేశించారా? ' అంటూ ప్రభాకర్‌రావుపై ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. మావోయిస్టుల సమాచారం కోసమంటూ ప్రభాకర్‌రావు పెట్టిన లిస్టులోని 618 మందిలో దాదాపు 300 మంది వాగ్మూలాలను సిట్ అధికారులు ఇప్పటికే నమోదు చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం



సత్యమేవ జయతే- కంది సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రానికి చెందిన మంగలి బాయికాడి కృష్ణ (55) ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆదివారం ఆత్మహత్యకు ప్రయత్నించారు. కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను 5000 ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి పట్టణ కమిటీ సభ్యులను గ్రామస్తులందరూ కొనియాడారు.

## సంగారెడ్డి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల లో ప్రవేశాల కు దరఖాస్తుల ఆహ్వానం



సత్యమేవ జయతే- సంగారెడ్డి సంగారెడ్డి తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ పి. హేమలత అర్హులైన మైనారిటీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు .
లి 2025 -26 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ %ఴ% నాన్ మైనారిటీ- ఓసి క్యాటగిరిలో 2 , బీసీ కేటగిరీలో 2 మరియు 6 ,7 %ఴ% 8 తరగతిలో ముస్లిం మరియు క్రిస్టియన్ మైనార్టీ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
9 తరగతిలో నాన్ మైనారిటీ బీసీ లో 2 ,అర్హత పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుంది
ఇంటర్ ఫస్టియర్ సీఈసీ %ఴ% ఎంపీసి గ్రూపులలో ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ %ఴ% నాన్ మైనారిటీ బీసీ కేటగిరీలో 2 అడ్మిషన్లు కలవు అని చెప్పారు.
దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను పాఠశాల మరియు కళాశాల అడ్మిషన్ డెస్క్ నందు సంప్రదించగలరు. దరఖాస్తులు చివరి తేదీ జూలై 31 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు .
దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధ్రువపత్రాలు ::
1.ఆధార్ కార్డు ,
2.ఆదాయ ధ్రువీకరణ పత్రం
3.కుల ధ్రువీకరణ పత్రం
4. రెండు పాస్ ఫోటోలు
5.ఫోన్ నెంబర్ .
మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 7331170817 సంప్రదించాలని కోరారు

## ప్రభుత్వ దవాఖానలో మొరాయించిన లిఫ్ట్.. భయాందోళనలో రోగులు



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జిల్లా జనరల్ హాస్పిటల్‌లోని లిఫ్ట్ మొరాయించింది. బుధవారం ఉదయం దవాఖానలోని పై అంతస్తుల నుంచి రోగులు, వారి బంధువులు లిఫ్ట్ లో కిందికి వస్తుండగా అర్ధాంతరంగా నిలిచిపోయింది. దాదాపు 15 మంది లిఫ్ట్ లో ఉండడం, అది మధ్యలో ఆగిపోవడంతో వారు ఆందోళనకు గురయ్యారు.ప్రాణం కాపాడుకునేందుకు వచ్చిన రోగులకు ఊపిరి పోయేంత పని అయిందని భయాందోళనకు గురయ్యారు. దవాఖానలో సెక్యూరిటీ, లిఫ్ట్ విభాగాలను పర్యవేక్షించాల్సిన సిబ్బంది లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. లిఫ్ట్ బాయ్ లు లేకుండానే లిఫ్ట్ లో ప్రయాణించడంతో ఈ పరిస్థితి తలెత్తిందని రోగులు ఆరోపించారు. రోగుల ఆర్తనాదాలతో అప్రమత్తమైన సిబ్బంది అష్ట కష్టాలు పడి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వ దవాఖానలో పాలన అస్తవ్యస్తంగా ఉందని, పట్టించుకునే నాథులు కరువయ్యారని రోగులు ఆరోపించారు.

## వికారాబాద్ జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రత ను నిర్ధారించడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో వర్షా పాతం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా .వర్షం కారణంగా ఆస్తి నష్టం, రోడ్లు మునుకు పోవడం, ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగకుండా ఏదైనా పరిస్థితు లను ఎదుర్కొంటున్న యువత సహాయం కోసం వెంటనే కంట్రోల్ రూమును సంప్రదించాలని ఆయన కోరారు.కంట్రోల్ రూమ్ ను సంప్రదించు నెంబర్లు 08416-2421367995061192పై తెలిపిన నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు.జిల్లా యంత్రాంగం పరిస్థితి ని చురుకుగా పర్యవేక్షిస్తుందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని,రెండు మూడు రోజుల్లో వర్షాల ప్రభావం వల్ల ప్రజలు జాగ్రత్త గా ఉండాలని, ప్రభుత్వం జారీ చేసిన భద్రత మార్గ దర్శకాలను పాటించాలని కలెక్టర్ సూచించారు.

# హుజూరాబాద్ గడ్డ కేసీఆర్ అడ్డా.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



- బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఉరికించి కొడతాం
- ఈటల పెద్ద మోసగాడు
- బండి ట్రాప్‌లో పడింది నేనుకాదు రాజేందర్
- కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఆయనకు లేదు
- మోసపోయిన వారంతా తిరిగి వస్తే స్వాగతం పలుకుతాం

సత్యమేవ జయతే - హుజూరాబాద్ హుజూరాబాద్ : హుజూరాబాద్ గడ్డ ఎప్పటికీ కేసీఆర్ అడ్డా అని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఉరికించి కొడతామని హెచ్చరించారు. రానున్న గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలో ప్రతీ చోట బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరుతామని చెప్పారు. ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని, టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్‌తోపాటు హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలను, నమ్ముకున్న కార్యకర్తలను కూడా మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఆయనను నమ్ముకొని మోసపోయిన నాయకులు, కార్యకర్తలు అధైర్య పడొద్దని, పార్టీలోకి తిరిగి వస్తే వారికి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈటల బీఆర్ఎస్ నాయకుల జోలికి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.
హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి లేదని, కేసీఆర్ పెట్టిన భిక్షతో పదవులు పొంది ఇప్పుడు ఆయననే విమర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేవుడు లాంటి కేసీఆర్‌ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. బీఆర్ఎస్‌లో ఉండి పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఆయనను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పికొట్టారని, పేదల నెత్తురి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేసిన ఈటలను కేసీఆర్ పార్టీ నుంచి వెళ్లగొట్టారని గుర్తు చేశారు. బీసీల మీద అప్పుడు లేని ప్రేమ ఇప్పుడెలా పుట్టిందని ప్రశ్నించారు. కొడుకు, బిడ్డ పేరు పక్కన రెడ్డి అని పెట్టుకున్న ఈటల బీసీ ఎలా..? అవుతాడని ప్రశ్నించారు.
ఆయన బీసీ ముసుగులో ఉన్న దొర అని ధ్వజమెత్తారు. ఈటల బీఆర్ఎస్‌లో చేరకముందే తన నాన్న పాడి సాయినాథ్‌రెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావు హుజూరాబాద్ నియోజకవర్గంలో అన్ని స్థానాలను గెలిపించారని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌తో వెళ్తే తాను బీజేపీలో కలుస్తానంటూ ఈటల మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. అలా అయితే ఈటల భట్టి విక్రమార్కతో ఒక ఫంక్షన్‌కు వెళ్లారని, అక్కడ దిగిన ఫొటో ఆయన అఫీషియల్ అకౌంట్లో పోస్టు చేశారని తెలిపారు. బండి సంజయ్ ట్రాప్‌లో తాను పడ్డానని ఈటల మాట్లాడుతున్నారని, కానీ బండి ట్రాప్‌లో పడింది తాను కాదని ఈటలేనని స్పష్టం చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గం ఆయనను ఎప్పుడో మరిచి పోయిందని, ఎలాంటి మద్దతు దొరకదనే విషయాన్ని మర్చిపోకూడదని హితవుపలికారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మర్చిపోయిందని విమర్శించారు.
నియోజకవర్గంలో సుమారు 40 వేల మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని, వారందరికీ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలను నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణరావు, మాజీ ఎంపీపీలు రాణి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రేణుక-తిరుపతిరెడ్డి, కన్వార్ సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక-శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, ఐలయ్య, రంజిత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల పై పర్యవేక్షణ ఏదీ ?..

- అసౌకర్యాలు.. అపరిశుభ్రంలో చదువులు
- అర్హత.. అనుభవం లేని టీచర్లతో బోధన
- వందల మందికి రెండు మూడు టాయిలెట్స్!
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు




సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : భావి భారత పౌరులను తీర్చిదిద్దే పాఠశాలల నిర్వహణ సక్రమంగా ఉండటం లేదు.. వందల మంది విద్యార్థులు చదువుకునే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మాత్రం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. విద్యార్థులకు ఎలాంటి రక్షణ కల్పించకుండా ప్రమాదకర గదుల్లో చదువులు చెప్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసౌకర్యాలు, అపరిశుభ్రంగా ఉన్న పాఠశాలల్లో అర్హత లేని టీచర్లతో బోధిస్తున్నారు. కాగా జిల్లాలో గత కొన్నేళ్ల గా పలు పాఠశాలలను అనుమతులు లేకుండా నడిపిస్తున్నా.. విద్యాశాఖాధికారులు మాత్రం పర్యవేక్షించిన దాఖలాలు లేవనే విమర్శలొస్తున్నాయి. జిల్లాలో మొత్తం సుమారు 90 వేల మంది విద్యార్థులు పాఠశాల విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో 60 వేలకు పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల ల్లో చదువుకుంటున్నారు.
అయితే కొన్ని ప్రైవేట్ బడుల్లో అసౌకర్యాలు, అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలకు పాఠాలు బోధిస్తూ, వందల మంది విద్యార్థులున్నా కేవలం రెండు మూడు టాయిలెట్స్ తో కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో పిల్లలు అనారోగ్యా భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని కొన్ని అనుమతులు లేని పాఠశాలలు కు విద్యా సంవత్సరం ఆరంభంలో కాకుండా ఏదాది ముగిసే సమయంలో విద్యాశాఖ అధికారులు నోటీసులు ఇవ్వడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో తల్లిదండ్రులు, విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని పలువురు మండిపడుతున్నారు. కొన్ని ప్రైవేట్ స్కూల్స్ సెలవు దినాల్లో కూడా విద్యాబోధన చేస్తున్న ఎంఈఓ లు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలువురు మండిపడుతున్నారు. పెద్దపల్లిలో ని ఓ భవనంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్ ను నడిపించకూడని విద్యాశాఖ అధికారులు నోటీసులు అందించినా, నిబంధనలకు విరుద్ధంగా మళ్లీ విద్యా బోధన చేయడం అనుమానాలకు తావిస్తుంది. విద్యాహక్కు చట్టం %-% 2009 ప్రకారం నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.
- అసౌకర్యాల చదువు.. అద్దగోలు ఫీజులు
జిల్లా లో ని కొన్ని ప్రైవేట్ పాఠశాల ల భవనాలు ప్రమాదకరం గా ఉన్నాయి. కొన్నింటికి రక్షణ గోడలు లేకపోగా, ఆవరణలో అపరిశు భ్ర వాతావరణం, స్కూళ్ల ముందు డ్రైనేజ్ లు ఉండి దుర్వాసన రావడం తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వందల మంది విద్యార్థులు రెండు, మూడు టాయిలెట్స్ తో నానా తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వ నిబంధనలు పాటించని పలు విద్యా సంస్థల్లో మాత్రం విద్యార్థుల నుంచి అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
చర్యలు తీసుకోవాలి..
- బండి రాజశేఖర్, ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్
జిల్లా లో నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. కొన్ని స్కూల్స్ లో సెలవు దినాల్లో కూడా విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. పెద్దపల్లి లోని ఐడియల్ స్కూల్ నడపకూడని విద్యాశాఖ అధికారులు నోటీసులు అందించినా, మళ్లీ విద్యా భోధన చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటమాడుతున్న ఐడియల్ స్కూల్ యాజమాన్యం పై జిల్లా జిల్లా ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలి.

# ఈ నెల 24 నుంచి రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-17 బాయ్స్అండ్ గర్ల్స్11వ తెలంగాణ స్టేట్ సబ్-జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఈనెల 24 నుంచి 27 వరకు నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్వీ వీసీపీ డాక్టర్ మూల జీతేందర్‌రెడ్డి, కార్యదర్శి డాక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. బుధవారం హనుమకొండలోని ఆఫీసర్స్‌క్లబ్ జరిగిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈనెల 24న క్వాలిఫైయింగ్ రౌండ్స్ ఆఫీసర్ క్లబ్, కిట్స్ కాలేజ్ మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు 25న ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే పోటీలకు ముఖ్యఅతిథులుగా వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ సన్‌ప్రీత్ సింగ్, తెలంగాణ యూనివర్సిటీ వైస్చాన్సలర్ డాక్టర్ టి.యాదగిరిరావు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు.
ఈ పోటీల్లో 20 జిల్లాల నుంచి 145 క్రీడాకారులు పాల్గొంటారని, 176 ఎంట్రీలు వచ్చాయని మొత్తం 190 మంది క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్, మిక్స్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిబంధనల మేరకు పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతితో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 27 ఉదయం ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, ఇంటర్నేషనల్ క్రీడాకారుడు, మాస్టర్స్‌బ్యాడ్మింటన్ సీఎం శశిధర్ పాల్గొని గెలుపొందిన వారికి షీల్డ్, బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు డిసెంబర్‌లో ఒడిషాలోని భువనేశ్వర్‌లో జరిగే జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో వరంగల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ పి.రమేశ్‌రెడ్డి, కోశాధికారి నాగకిషన్, సభ్యులు శంకర్ పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో విద్యా సంస్థల బంద్ సంపూర్ణం




సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : విద్యార్థుల సమస్యలపై విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా విద్యాసంస్థల బంద్ బుధవారం సింగరేణి మండల వ్యాప్తంగా సంపూర్ణంగా జరిగింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు స్వచ్ఛంద బంద్‌ను పాటించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు చిలుముల భరత్, డివైఎఫ్ఐ నాయకులు ఆదర్ల వినయ్ మాట్లాడుతూ బడ్జెట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి కేటాయించాల్సిన 10 శాతం కేంద్ర ప్రభుత్వం, 30% రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉండగా పాలకులవి పేరు గొప్ప ఊరు దిబ్బలాగా వ్యవహార శైలి ఉందని ఎద్దేవ చేశారు. అందుకే విద్యారంగం ఎక్కడ వేసిన గొంగడి అక్కడ లాగానే ఉన్నదని వారు విమర్శించారు. వేల ఉద్యోగాలు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం కోట్ల కొలువులు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఎన్ని చెప్పినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విమర్శించారు. ఎంఈఓ, డిఈఓ పోస్టులు ఖాళీగా ఉండటం వలన విద్యారంగం, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతూ ఉంటే పాలకులు మిన్నకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్, సంపత్, ఏఐఎస్ ఎఫ్ నాయకులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా..తాండూర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం , ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. బుధవారం. రోజు తాండూర్ ప్రభుత్వ హాస్పిటల్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.
వర్షాకాలం రానున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి.. మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారుఆసుపత్రిలోనే పలు విభాగాలను పరిశీలించారు.. సిబ్బంది హాజరు గురించి ఆయా శాఖలో అధికారుల తో ఆరాతీశారు
అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలని..వైద్యులు సమయపాలన పాటించాలని వెల్లడిచారు. మాత శిశు ఆసుపత్రిలో రికార్డులు పరిశీలన.. రోజుకు వచ్చే గర్భిణీ స్త్రీల వివరాలు అడిగి తెలుసుకున్నారు
వర్షాకాలంలో ఆసుపత్రి చుట్టూ నీరు నిలవకుండా చూడాలని. పరిశుభ్రతతో పాటు.. ఆసుపత్రిలో మైనర్ రిపేర్లు ఉంటే చేయాలంటూ పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారి చేశారు..

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అక్రమాలు.. తప్పుడు నివేదికలపై కలెక్టర్ సీరియస్



సత్యమేవ జయతే – నాగర్ కర్నూల్ నాగర్ కర్నూల్ : కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పథకం ప్రారంభంలోనే అధికారుల అలసత్వం వల్ల అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. జిల్లాలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో తప్పుడు నివేదికల నమోదు వంటి తీవ్ర నిర్లక్ష్యం కారణంగా నలుగురు పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు పడింది.
నాగర్ కర్నూల్ జిల్లాలోని బల్మూర్ మండలం పోలిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.బాలరాజు, బిజినపల్లి మండలం గంగారం గ్రామ కార్యదర్శి టి.నరేందర్ రెడ్డి, బిజినపల్లి మండలం అల్లిపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ జి.రజిని, ఊరుకొండ మండలం గుడిగానిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి డి.రామచంద్రయ్యలను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.పనులలో జాప్యం, తప్పుడు నివేదికలు వంటి ఘటనలు వెలుగులోకి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సమర్థంగా వినియోగించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉండగా నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

### విద్యాశాఖ మంత్రిని నియమించాలి : ఎస్ఎఫ్ఐ




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినప్పటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ కనగల్లు మండల కార్యదర్శి ఇరుగంటి హరిచంద్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ మండలంలో విజయవంతమైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలన్నారు.హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న గురుకుల హాస్టల్స్ భవనాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ అక్రం, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆకారపు కుమార్, రఫీ, నాగరాజు, హేమంత్, ధనంజయ, శివ పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశాల తుదివిడత వెబ్ కౌన్సిలింగ్



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : టీజీపాలిసెట్–2025 డిప్లొమా కోర్సుల తుది విడత వెబ్ కౌన్సిలింగ్ ఈనెల 24 నుంచి వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రైవేట్ కళాశాలలలో ప్రవేశాల కోసం ఈ తుది విడతలో పాల్గొనడానికి అభ్యర్థులు సన్నద్ధం కావాలని వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు కూడా తమకు బెటర్‌మెంట్ అవసరమైతే తిరిగి ఆప్షన్లు ఇవ్వవచ్చని, అలాగే మొదటి విడతలో సీటు పొందని అభ్యర్థులు కూడా ఈ తుది విడతలో అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. అయితే మొదటి విడతలో కౌన్సిలింగ్‌కు హాజరుకాకపోయిన అభ్యర్థులు తుది విడతకు కొత్తగా స్లాట్ బుక్ చేసుకుని ధృవపత్రాల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు.
ఈ సందర్భంగా టీజీ పాలిసెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌గా గుర్తింపు పొందిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కేంద్రంలో ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లు పూర్తయినట్లు, అభ్యర్థులు సకాలంలో అవసరమైన ధృవపత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ (స్లాట్‌బుక్ చేసిన అభ్యర్థులకు) 24న, ఆప్షన్ల ఎంపిక (మొదటి విడత సీటు పొందినవారూ, పొందనివారూ) 24 నుంచి 25 వరకు, ఆప్షన్ల ఫ్రీజింగ్ (చివరి తేది) 25, తాత్కాలిక సీటు కేటాయింపు 28లోపు, ఫీజు చెల్లింపు వెబ్ సెల్ఫ్ రిపోర్టింగ్ 28 నుంచి 29 వరకు, కాలేజీల్లో హాజరు నమోదు 28 నుంచి 30 వరకు, జాయినింగ్ వివరాల అప్డేట్ చివరి తేదీ జూలై 31, అకాడమిక్ సెషన్ ప్రారంభం 28, ఒరియంటేషన్ క్లాసులు జుల 28 నుంచి 30 వరకు, తుది విడత సీటు కేటాయింపు అనంతరం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం తప్పనిసరి, ఫీజు చెల్లించి వెబ్ సెల్ఫ్ రిపోర్ట్ చేసిన అభ్యర్థుల సీటు మాత్రమే స్థిరంగా పరిగణించబడుతుందన్నారు.
ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో తుది విడతలో సీటు పొందిన విద్యార్థులకు ఇంటర్నెట్ స్లైడింగ్ ద్వారా అదే కాలేజీలో ఇతర బ్రాంచ్‌కు మారేందుకు అవకాశం కూడా ఇంటర్నెట్ స్లయిడింగ్ ద్వారా ఉంటుందన్నారు. వెబ్ ఆప్షన్ల ఎంపిక ఆగస్టు 2 నుంచి 3 వరకు స్లయిడింగ్ సీటు కేటాయింపు ఆగస్టు 5 వరకు జరుగుతుందని, బ్రాంచ్ మారిన విద్యార్థులు వారి కొత్త బ్రాంచ్‌లో రిపోర్టింగ్ ఆగస్టు 6 వరకు స్పాట్ అడ్మిషన్స్ ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీల్లో మిగిలిన ఖాళీలను నింపేందుకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఆగస్టు 5 నుంచి ప్రారంభమై 11వ తేదీ వరకు ముగుస్తుందన్నారు. మరింత సమాచారం కోసం అధికారిక వెబ్ సైట్‌నుhttps://tgpolycet.nic.in% సందర్శించాలన్నారు.

# అల్లంపూర్‌లోని వంద పడకల దవాఖానలో వైద్య సేవలు ప్రారంభం




సత్యమేవ జయతే – అల్లంపూర్
అల్లంపూర్ : అలంపూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి వంద పడకల దవాఖాన వైద్య సేవలు బుధవారం ప్రారంభం అయ్యాయని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ అన్నారు. బుధవారం ఉండవెల్లి మండలం అల్లంపూర్ చౌరస్తాలోని వంద పడకల హాస్పిటల్ వైద్య సేవలను వైద్య బృందం ప్రారంభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఎమర్జెన్సీ సేవలు ఉన్న కర్నూల్ లేదా హైదరాబాద్ పట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఈరోజు వైద్య సేవలు ప్రారంభం కావడంతో అలంపూర్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని అన్నారు.
అనంతరంహాస్పిటల్‌లో ఉన్న వైద్యులను, ఏఎన్ఎంలను, స్టాఫ్ ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. వంద పడకల దవాఖాన సేవలు వినియోగించుకోవాలని..ఇంకా కొంత సామగ్రి, వైద్యులు రావాల్సి ఉందని, ప్రస్తుతానికి సాధారణ ఓపి సేవలు మాత్రమే అందుబాటులోకి ఉంటాయని సివిల్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్ తెలిపారు.మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, అంతవరకు అలంపూర్ నియోజకవర్గం నుండి వచ్చిన పేషెంట్లు కానీ ప్రజలు కానీ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రమణ, జగన్మోహన్ నాయుడు, గోపాల్, అడ్డాకుల రాము, చంద్రశేఖర్ రెడ్డి, ముక్తార్, రామాచారి తదితరులు ఉన్నారు.

# సూత్రధారులపై ఫోకస్ ఏది..?



**- డ్రగ్స్, అక్రమాయుధాలు, సైబర్ నేరాలలో పరారీలో కీలక నిందితులు**

**- పట్టుబడుతుంది మధ్యవర్తులే..!**

**- అమ్మేవారు, కొనేవారి జాడ అంతంత మాత్రమే**

**- పకడ్బందీ ప్రణాళికలతోనే మూలాలకు చెక్**

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : డ్రగ్స్, అక్రమాయుధాలు, సైబర్ నేరాల కేసుల దర్యాప్తులో పోలీసులు మూలాల వరకు వెళ్లడం లేదనే విమర్శలు వినిపిస్తన్నాయి. చాలా కేసులలో చివరి వరకు వెళ్లకుండా ఆయా కేసుల దర్యాప్తును అంతకే ముగించేస్తున్నారు. ఆయా కేసులు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలతో ముడిపడి ఉండటమే ప్రధాన కారణమని పోలీసులు పేర్కొంటున్నా.. కీలక సూత్రధారులు ఆయా కేసులలో నుంచి తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
ఒడిశా, ఏపీ సరిహద్దుల నుంచి గంజాయి స్మగ్లింగ్ కావడం, రవాణా చేస్తున్న వాళ్లు హైదరాబాద్ పరిసరాలలో పట్టుబడటంతో అటూ అమ్మేవారు, ఇటూ కొనేందుకు కాంట్రాక్టు ఇచ్చిన వారు తప్పించుకొని పోతున్నారు. సైబర్‌నేరాలలో చాలా కేసులలో ప్రధాన సూత్రధారులను ట్రై పోలీస్ కమిషనరేట్లలో పోలీసులు పట్టుకోవడం లేదు.
ఇందుకు చాలా కారణాలుంటున్నాయి. కొన్ని కేసులలో సూత్రధారులు విదేశాలలో ఉండటం, మరికొన్ని కేసులలో సూత్రధారులు నేరానికి వాడిన ఫోన్ నంబర్, ఇంటర్‌నెట్‌ను వెంటనే మార్చేయడం, సాంకేతికంగా తమ ఆనవాళ్లు ఎక్కడా దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటూ నేరాలకు పాల్పడుతున్న ఘటనలతో సూత్రధారులు తప్పించుకుంటున్నారు.
అక్రమాయుధాల కేసులలోనూ ఇతర రాష్ట్రాలలో అమ్మిన వారెవరు.. ఇక్కడ కొనేందుకు ప్రయత్నించిన వారెవరు అనే విషయాన్ని పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్ పోలీసులతో అక్రమాయుధాలు విక్రయించేందుకు ప్రయత్నించిన వారు అప్పడప్పుడు చిక్కుతున్నారు. అలాంటి వారిని అరెస్ట్ చేసి ఆయా కేసులను అంతవరకే ముగించేస్తున్నారనే విమర్శలున్నాయి.
**– దొరికితేనే.. దొంగలు..**
ఆయా కేసులలో మధ్యవర్తులుగా వ్యవహరించే వాళ్లే పోలీసులకు చిక్కుతున్నారు. కొన్ని కేసులలో సూత్రధారులు దొరికితేనే దొంగలవుతున్నారు, దొరకలేదంటే దర్జాగా బయట తిరుగుతున్నారు. అయితే ఇతర రాష్ట్రాలలో ఉండే నేరగాళ్లను పట్టుకోవడం కోసం పోలీసు శాఖకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం, నిధులు, తగిన సిబ్బంది లేకపోవడం కూడా ఇబ్బందిగా మారుతుంది. సూత్రధారులకు సంబంధించిన నేరస్తులు ఇక్కడ దొరికిపోయారంటే వెంటనే సూత్రధారులు తమ అడ్డాలను మార్చేస్తున్నారు. ఇక్కడ చిక్కిపోయిన నేరస్థులిచ్చిన సమాచారంతో ఇతర ప్రాంతాలలోకి వెళ్లి పోలీసులు గాలింపు చేపట్టినా అసలు సూత్రధారులు తప్పించుకుపోతున్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో డ్రగ్స్ కేసులలో డిమాండ్, సైప్లె గొలుసును తెగ్గొట్టేందుకు పోలీసులు పక్కా ప్రణాళికలతో ముందుకెళ్లారు. సైప్లె చేసేవాళ్లు ఎక్కడున్నా పట్టుకుంటామనే భయాన్ని కల్పించారు. అందుకు చాలా కేసులలో ఇతర రాష్ట్రాలలో ఉన్న సూత్రధారులను పట్టుకున్నారు. అయితే ఏడాదిన్నరగా ట్రై పోలీస్ కమిషనరేట్లలో ఆ పరిస్థితి లేదు. ఇటీవల ఈగల్‌కు భారీ ఎత్తున డ్రగ్స్ వినియోగదారులు, సరఫరాదారులు పట్టుబడ్డారు. అయితే ఇక్కడ పట్టుబడిన నేరస్థులిచ్చిన సమాచారంతో ఇతర రాష్ట్రాలలో ఉండే సరఫరాదారులను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు సాగించాల్సి ఉందంటూ స్థానిక ప్రజలు సూచిస్తున్నారు.
**– సరికొత్త ప్లాన్లతో..**
ఇతర రాష్ట్రాలలో ఉండే నేరస్థులు హైదరాబాద్ వైపు చూడకుండా ఉండేలా గత పదేండ్లు పోలీసులు పకడ్బందీ ప్రణాళికలను అమలు చేశారు. తెలంగాణ పోలీసులను చూస్తే ఇతర రాష్ట్రాలలో ఉండే నేరగాళ్లలో వణుకు పుట్టే పరిస్థితి ఉండటంతో పాటు నేరస్థుల సర్కిళ్లలో హైదరాబాద్ వద్దు వెళ్లవద్దనే చర్చలు కూడా సాగిన సందర్భాలున్నాయి. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో డ్రగ్స్, అక్రమాయుధాలు, సైబర్‌నేరాలకు సంబంధించిన నేరాలలో సూత్రధారులు కొత్త కొత్త ప్లాన్లను అమలు చేసుకుంటున్నారు.
ఇందుకు మధ్యవర్తులుగా కొత్తవారిని నియమించుకుంటూ డ్రగ్స్ సరఫరాను చేయించడం, అక్రమాయుధాలను విక్రయించే ముఠాలను ప్రోత్సహించే పరిస్థితులు తీసుకొస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఇప్పటికైనా పోలీసులు ఆయా కేసులలో ఇప్పటికే తప్పించుకున్న సూత్రధారులను పట్టుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికలను అమలుచేయాల్సిన అవసరం ఉంది. పోలీసుల నిఘాకు దొరుకుతున్నవి కొన్నే, దొరకని వారు కూడా ఇంకా ఉండే అవకాశాలున్నాయని టాక్. కీలకమైన కేసులలో మూలాల వరకు వెళ్లి సూత్రధారులను పట్టుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## ద్విచక్ర వాహనంపై గంజాయి తరలింపు.. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సత్యమేవ జయతే – మునిపల్లి మునిపల్లి : ఓ వ్యక్తిగుట్టుచప్పుడు కాకుండా ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఎస్ఐ రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయిని తరలిస్తున్నట్లుగా అందిన పక్కా సమాచారం మేరకు ముంబయి జాతీయ రహదారిపై కంకోల్ డెక్కన్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సమయంలో బీదర్ నుంచి హైదరాబాద్ (%ూ39ూఖ%9623) ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకుల నుంచి 500 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇద్దరు గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారని ఎస్ఐ వివరించారు. నిందితులను మొజాల ఈశ్వర్ (21), బోయిని నిఖిల్ (19)గా గుర్తించారు. ఈశ్వర్ స్వస్థలం ఏపీలోని గుంటూరు కాగా.. నిఖిల్‌ది సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం కవెల్లి గ్రామంగా గుర్తించినట్లు తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. గంజాయి తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రైతులందరూ తిరగబడతారు.. ఆర్ఆర్ఆర్ పక్కన రైల్వే సర్వేను నిలిపివేయాలి కాంగ్రెస్ నాయకురాలు సంధ్యారాణి



సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : రీజినల్ రింగ్ రోడ్ పక్కన రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ సంధ్యారాణి వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణలో భాగంగా రైతులు ఇప్పటికే చాలా నష్టపోయారని గుర్తు చేశారు.
ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో భాగంగా ఇప్పటికే రైతులు 100 మీటర్ల పొడవునా వ్యవసాయ భూములను వదులుకోవడం జరిగిందని, ప్రభుత్వం మరో 20 నుండి 25 మీటర్ల భూములను తీసుకుంటామని భావించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇదే గనుక జరిగితే ఇప్పటికే భూములు కోల్పోయిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారని గుర్తు చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి రైతులందరూ వ్యతిరేకంగా తిరగబడతారని హెచ్చరించారు. రైతుల నుండి మళ్లీ భూములను లాక్కుంటే కాంగ్రెస్ పార్టీకి పెద్ద సమస్య వచ్చి పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
– కొత్త సర్వే నిర్ణయాన్ని నిలిపివేయాలి..
రైల్వే లైన్ కోసం గతంలో మూడు నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలో రైలు మార్గం చేపట్టాలని ప్రతిపాదన ఉందని, సర్వే కూడా చేయడం జరిగిందని అన్నారు. కానీ నేడు ఆ మార్గం నుండి కాకుండా ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోయిన రైతుల నుండి మరో 20 నుండి 25 మీటర్ల భూమిని సేకరించాలని ప్రభుత్వం భావించడం మంచిది కాదన్నారు. దయచేసి ప్రభుత్వం తీసుకున్న ఈ కొత్త సర్వే నిర్ణయాన్ని నిలిపివేయాలని సూచించారు.
రైతులు ఇప్పటికే ట్రిబుల్ ఆర్ కోసం భూములు వదులుకున్నారని.. అందులో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, చిన్న సన్న కారు రైతులు ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి మొదటి ప్రతిపాదన ప్రకారమే భూముల సేకరణ చేయాలని కోరారు. ఇప్పటికీ మండల పరిధిలోని రెడ్డిపల్లి, మహమ్మదాబాద్, మూసాపేట్ ఇతర గ్రామాల రైతులలో ఆందోళన మొదలైందని, ఇది పార్టీకి తీరని నష్టం తీసుకువస్తుందని హెచ్చరించారు.

## విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించాలి



సత్యమేవ జయతే – నర్సాపూర్ నర్సాపూర్ : హాస్టల్లోని విద్యార్థులకు తక్షణమే కాస్మోటిక్ చార్జీలను చెల్లించాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ హాస్టల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించరు. ఈ సందర్భంగా వార్డెన్లు వారి వారి హాస్టల్ లో గల సమస్యలను, ఇబ్బందులను ఎమ్మెల్యే ముందు ఏకరువు పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. హాస్టల్లో అన్ని సదుపాయాలు సక్రమంగా ఉంటేనే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించారు.
విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలను అందించాలని వార్డెన్లకు సూచించారు. కిచెన్లో మెనూకు సంబంధించిన చాట్ ను ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందివ్వాలని ఆదేశించారు. హాస్టల్లో డ్రైనేజ్, కాంపౌండ్ వాల్ తదితర సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి హాస్టల్‌కు మిషన్ భగీరథ కనెక్షన్లు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుతం కొన్ని హాస్టల్లో మిషన్ భగీరథ కనెక్షన్ లేదని వాటిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.
పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. ఇక మీదట ప్రతి హాస్టల్‌ను సందర్శిస్తానని, హాస్టల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. హాస్టల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడవద్దని మీకు నేనున్నానని వార్డెన్ లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ నీలిమ, మెదక్ ఏబిసడిఓ గంగ కిషన్, సంగారెడ్డి ఏబిసిడిఓ అమర జ్యోతి, ఎంఈఓలు తారా సింగ్, బుచ్చ నాయక్, ఏఎస్విడిఓలు లింగేశ్వర్ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీలు



సత్యమేవ జయతే – మెదక్
మెదక్ : నకిలీ విత్తనాలను ఎవరైనా విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు , మెదక్ టౌన్ ఎస్ఐ అమర్ హెచ్చరించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎస్ఐ అమర్ కలిసి ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్‌లు, బిల్ బుక్కులను పరిశీలించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని, దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు.
ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు, ఎరువులే ఉన్నాయా..? విక్రయాలకు సంబంధించి రైతుల వివరాలు, వారి పేరు నమోదు చేస్తున్నారా.. లేదా..? అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజ శేఖర్, సీఈఓ సాయికుమార్ , కానిస్టేబుల్ రవి, సిబ్బంది ఉన్నారు.

# మార్పు స్పష్టం.. యూరియా దొరకడమే కష్టం

- జిల్లాలో యూరియా కోసం బారులు తీరుతున్న రైతులు..
- పనులు మానేసి గంటల తరబడి క్యూలో పడిగాపులు
- స్టాక్ ఉందని అధికారులు చెబుతున్నా..
- అన్నదాతలకు తప్పని ఇబ్బందులు
- జిల్లాకు 39 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరంకాగా..
- అందుబాటులో 6065 మెట్రిక్ టన్నుల యూరియా



సత్యమేవ జయతే – వికారాబాద్ వికారాబాద్ : జిల్లా రైతాంగాన్ని యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. మే నెల చివరి వారంలో కురిసిన వర్షాలకు కొందరు విత్తనాలను నాటారు. 40 శాతం మంది అన్నదాతలు విత్తనాలను నాటేందుకు వర్షం కోసం ఎదురుచూశారు. వరి నాట్లు ప్రారంభం కావడంతోపాటు రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న, పత్తికి యూరియా తప్పనిసరిగా వేయాల్సి ఉండడంతో యూరియా కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు.
జిల్లాకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ.. వాస్తవానికి సరిపోను స్టాక్ లేకపోవడంతోనే అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తున్నది. అరకొర నిల్వలతో రైతులు వ్యవసాయ పనులు వదులుకొని అగ్రో రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌ల వద్ద పడిగాపులు పడుతున్నారు. జిల్లాలో గత రెండు రోజులుగా యూరియా విక్రయించే అన్ని కేంద్రాల వద్ద రైతులు క్యూలో బారులు తీరుతున్నారు.
మంగళవారం వికారాబాద్‌తోపాటు జిల్లాలోని మండలాల్లో యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని పనులు మానుకొని పడిగాపులు గాచారు. అయినా కొంతమందికే యూరియా దొరుకుతున్నది. ఆ తర్వాత నో స్టాక్ బోర్డు దర్శనమిస్తున్నది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో సకాలంలో యూరియా నిల్వలను అందుబాటులో ఉంచారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ యూరియా కష్టాలు మొదలయ్యాయని రైతుల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతున్నది.
– డిమాండ్‌ను గుర్తించని అధికారులు
వర్షాలు కురిస్తే ఒక్కసారిగా యూరియా కొనుగోలుకు డిమాండ్ పెరుగుతుందని గుర్తించని అధికారులు అన్నదాతలను ఇబ్బందులపాలు చేస్తున్నారు. యూరియా కొరతతో అన్నదాతలు కష్టాలు పడుతున్నప్పటికీ అధికారులు మాత్రం జిల్లాలో స్టాక్ ఉందంటూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు చెబుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్రారంభంలోనే 2500 మెట్రిక్ టన్నుల వరకు యూరియాను ఆయా కేంద్రాల్లో నిల్వ ఉంచినప్పటికీ సరిహద్దు ప్రాంతాల్లో యూరియాను కర్నాటక రైతులు కొనుగోలు చేసినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు.
యూరియా కొరతను ఆసరాగా తీసుకుంటున్న కొందరు డీలర్లు బ్లాక్‌లో పెట్టి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఒక్కో బస్తాకు రూ.270 నుంచి రూ.280లకు విక్రయించాల్సి ఉండగా.. కొందరు ఒక్కో బస్తాకు రూ.350 వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు వరికి ఒక ఎకరాకు రెండు బస్తాలు, మొక్కజొన్నకు మూడు బస్తాల యూరియా వేయాల్సి ఉండగా, రెట్టింపుగా యూరియాను పంటలకు వేస్తుండడంతోనే యూరియా వాడకం పెరిగిందని అధికారులు చెబుతున్నారు.
– అందుబాటులో 6065 మెట్రిక్ టన్నులు
జిల్లా అధికారులు జిల్లా అంతటా సరిపోను యూరియా స్టాక్ ఉందని చెబుతున్నా.. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా స్టాక్ లేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. సరిపోను యూరియా ఉంటే రోజుల తరబడి క్యూలో ఎందుకు పడిగాపులు పడుతామని అన్నదాతలు నిలదీస్తున్నారు. జిల్లాలో సాగు చేసే పంటలను బట్టి యూరియాకు సంబంధించి జిల్లాకు 39 వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ప్రస్తుతం 6065 మె.ట యూరియా మాత్రమే అందుబాటులో ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు. అందుబాటులో ఉన్న యూరియా రిటైలర్స్ వద్ద 1884, సొసైటీల వద్ద 598, మార్క్‌ఫెడ్ వద్ద 3584 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు అధికారులు లెక్కలు చూపిస్తున్నారు. ఇప్పటికే కొంతమేర యూరియాను రైతులు కొనుగోలు చేశారని చెబుతున్నా.. 2-3 వేల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ కొనుగోలు చేయలేదని తెలుస్తున్నది.
– ఎరువుల కొరత తీవ్రంగా ఉంది
మండలంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ రైతులు ఎరువుల కోసం తిరిగిందిలేదు. అన్నదాతల అవసరాన్ని బట్టి ఎరువులు, విత్తనాలు పంపిణీ చేసింది. పదేళ్ల కాలంలో ఏనాడూ రైతులు ఎరువుల కోసం దుకాణాల చుట్టూ తిరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎరువుల కొరత తీవ్రంగా ఏర్పడింది. అధికారులు ఇప్పటికైనా అన్నదాతలకు అవసరమున్న మేర ఎరువులను సమయానికి అందించాలి.

%-% చాకలి లక్ష్మయ్య, రైతు సంఘం అధ్యక్షుడు ధారూరు

– సమయానికి ఎరువులు అందించాలి
రైతులకు అందుబాటులో ఎరువులను ఉంచి, సమయానికి అందించాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమయాని అన్నదాతలకు ఎరువులను అందించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రువులను సమయానికి అందించలేకపోతున్నది. గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ రైతులు లైన్లలో నిలబడలేదు. సమయానికి ఎరువులందిస్తే ఏ సమస్యా ఉండదు.

%-% బి.రాజు. రైతు, కెరెల్లి గ్రామం, ధారూరు మండలం

– పనులు వదులుకొని పడిగాపులు..
అవసరమైనప్పుడు యూరియా దొరకడం లేదు. కోట్‌పల్లి మండలంలో ఎక్కడ అడిగినా వ్యాపారులు యూరియా లేదంటున్నారు. ప్రస్తుతం దొడ్డు రకం యూరియా వచ్చింది. ఇక్కడ మాకు సన్నరకం యూరియా అవసరం ఉంటుంది. స్టాక్ మాత్రం ఉండడంలేదు. రైతులకు అవసరమైనప్పుడు సర్కారు అందుబాటులో ఉంచాలి. లేదంటే వ్యవసాయ పనులు వదులుకొని పట్టణాలకు ప్రయాణం చేయాల్సి వస్తున్నది.

%-% లక్ష్మణ్, రైతు, ఎన్నారం గ్రామం, కోట్‌పల్లి మండలం

– గతంలో సునాయసంగా దొరికేది
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైనప్పుడు యూరియా దొరికేది. ఇప్పుడు ఎక్కడ వెదికినా దొరకడంలేదు. దుకాణాల్లో ఎవరిని అడిగినా లేదని, కొరత ఉందని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇలాంటి సమస్యలు వస్తున్నాయి.

%-% రాజేందర్ యాదవ్, రైతు, రావులపల్లి , మర్పల్లి మండలం

# మరమ్మతులు చేతకాక డిజైన్లపై ఏడుపు

- వ్యర్థాలతోనే ఫ్లై ఓవర్ల మునక
- స్వీపింగ్ యంత్రాలను రద్దు చేసిన జీహెచ్ఎంసీ
- కొత్తగూడ ఫ్లై ఓవర్ ఘటనలో దిద్దుబాటు చర్యలు
- జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ అధికారుల తనిఖీల్లో వెల్లడైన లోపాలు



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్‌లో సాధారణంగా రెండు సెంటీ మీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైతే రహదారులపై భారీగా నీరు నిలుస్తుంది..141 నీటి నిల్వ ప్రాంతాలను జీహెచ్ఎంసీ గుర్తించింది.. వర్షాలు పడిన సందర్భంలో ఈ ప్రాంతాలపై మాన్‌సూన్ యాక్షన్ బృందాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి సహాయక చర్యలు వేగం చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత శుక్రవారం కురిసిన వర్షంతో కొత్తగూడ ఫ్లై ఓవర్‌పై భారీగా వరద నీరు చేరింది.
దీనికి ప్రధాన కారణం నిర్వహణ లోపమే అన్నది సుస్పష్టం.. మంగళవారం జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖ అధికారుల సంయుక్త తనిఖీల్లో ఇదే తేల్చారు. ఫ్లై ఓవర్ నుంచి వరద నీరు కిందికి వెళ్లే మార్గాలు పూర్తిగా సిల్ట్, చెత్తతో మూసుకుపోవడం వల్లనే నీరు నిలిచిపోయిందని పేర్కొన్నారు.. కొత్తగూడ ఫ్లై ఓవర్ డిజైన్ లోపమే అన్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఫ్లై ఓవర్‌పై గ్రిల్స్‌ను శుభ్రంగా చేసి వరద నీరు దిగువకు వెళ్లేలా చర్యలు చేపట్టామని తెలిపారు.
ఎస్ఆర్‌డీపీ (వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం)లో భాగంగా 47 ప్రాజెక్టుల్లో దాదాపు 37 ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకురాగా ఇందులో 23 ఫ్లై ఓవర్లు ఉన్నాయి. ఎక్కువ శాతం శేరిలింగంపల్లి, చార్మినార్, ఎల్బీనగర్‌లో అత్యధికంగా ఉన్నాయి. ఐతే ప్రాజెక్టు విభాగం ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టి నిర్వహణ బాధ్యతలను మెయింటనెన్స్ విభాగాన్ని అప్పజెబుతూ వస్తున్నది. నిర్వహణలో భాగంగా ప్రధాన రహదారులతో పాటు ఫ్లై ఓవర్లపై స్వీపింగ్ మిషిన్లతో పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నారు. ఆరు జోన్లలో 525 భాగాల్లో 811.96 కిలోమీటర్ల మేరలో రూ.1839 కోట్లతో సీఆర్ఎంపీ ప్రాజెక్టు కింద ప్రైవేట్ ఏజెన్సీలు ఐదేళ్ల పాటు నిర్వహణ చేపట్టగా, గత డిసెంబర్‌లో గడువు ముగిసింది.
ఇదే క్రమంలో ఏజెన్సీలతో పాటు ఫ్లై ఓవర్లపై పారిశుధ్య నిర్వహణ జీహెచ్ఎంసీ చేపడుతుండగా, 38 స్వీపింగ్ మిషిన్లతో ప్రధాన రహదారులతో పాటు ఫ్లై ఓవర్లపై ఎలాంటి చెత్త, ఇతర వ్యర్థాలు లేకుండా చూస్తుండగా, గత నెల 30 స్వీపింగ్ మిషిన్ల టెండర్ గడువు ముగియడం, రెన్యువల్ చేయకపోవడంతో పారిశుధ్య నిర్వహణ అటకెక్కింది. మాన్‌సూన్ యాక్షన్ బృందాలు ఫ్లై ఓవర్లపై దృష్టి సారించకపోవడం, సరైన స్వీపింగ్ వ్యవస్థ లేదు. ఫ్లై ఓవర్‌పై చెత్తా చెదారం, కవర్లు, బీర్ బాటిళ్లు, కర్రలు, ప్లాస్టిక్ వ్యర్థాలు వంతెనలపై పేరుకుపోయాయి. ఫలితమే కొత్తగూడ ఫ్లై ఓవర్ నీట మునగడానికి కారణమైందని అధికార వర్గాలు చెబుతున్నాయి.
– నీరు నిల్వకుండా ఏం చేస్తారంటే..
ఫ్లై ఓవర్ల నుంచి వరద నీరు కిందికి వెళ్లేలా ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేస్తారు. వాటిలోకి వర్షపు నీరు చేరేలా పైన క్యాచ్‌పిట్ల తరహాలో గ్రిల్స్ ఉంటాయి. గత శుక్రవారం భారీ వర్షం కురవడంతో ఫ్లై ఓవర్లపై ఉన్న వ్యర్థాలు గ్రిల్స్ వద్దకు చేరుకున్నాయి. దీంతో వరద నీరు కిందకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కొత్తగూడ ఫ్లై ఓవర్‌పై భారీగా వరద నీరు నిలవడానికి ఇది కూడా కారణమని అధికారులు చెబుతున్నారు. కొత్తగూడ ఫ్లై ఓవర్ ఘటనతో ఎట్టకేలకు హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. మెయింటనెన్స్ సీఈ సహదేవ్ రత్నాకర్ పర్యవేక్షణలో అన్ని పనులు చేపడుతున్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.

## ఎస్ ఫ్ ఐ ఆధ్వర్యంలో

## - వికారాబాద్ జిల్లాలో అన్ని విద్యాసంస్థల బంద్ విజయవంతం..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లావికారాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాపిత బంద్ లో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్ ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ,ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ , జిల్లా ఉపాధ్యక్షుడు తేజ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,2020 నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల లో భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ బంద్ కు సహకరించిన ప్రైవేట్, గవర్నమెంట్ పాటశాల లు ,కళాశాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు రెహాన్ సిద్దు , నరేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# భారమవుతున్న బతుకుబండి

**- ఆటో కొనుగోలుపై అదనపు భారం**

**- ప్రభుత్వ జీఓకు విరుద్ధంగా విక్రయాలు**

**- చక్రం తిప్పుతున్న ఫైనాన్షియర్లు**

**- అవసరాన్ని క్యాష్ చేసుకుంటున్న సంస్థలు**

**- చోద్యం చూస్తున్న ఆర్టీఏ అధికారులు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : నగరంలో ఫైనాన్స్ సంస్థల నిర్వాహకులు ఆటో డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఆటో కొనుగోలు చేయాలంటే ఫైనాన్స్ తీసుకునే వారిపై అదనంగా రూ.30 వేల నుంచి 40వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇలా వేలాది మంది ఆటో డ్రైవర్ల నుంచి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఒక్క సీఎన్జీ ఆటో రూ.2.40లక్షలు ఉండగా ఫైనాన్స్ పేరు మీద అదనంగా రూ.30 వేల భారం మోపారు.

మరోవైపు షోరూం నిర్వాహకులు అదనంగా రూ.40 వేలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధిక డబ్బులపై ప్రశ్నిస్తే ఆటో కొనుగోలుకు అనుమతినివ్వరోమననే భయంతో ఫైనాన్స్‌కు అంగీకరిస్తున్నారు. దీనిపై రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదులు వెళ్లిన చర్యలు తీసుకోవడం లేదని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. నగరంలో 90 శాతం ఫైనాన్స్ సంస్థలకు అనుమతి లేదు. కానీ అనధికారికంగా వారు ఇష్టానుసారంగా అధిక డబ్బులు మోపుతూ ఫైనాన్స్ ప్రక్రియను చేస్తున్నారు.

ఇందులో అటు రాజకీయ నాయకుల అండదండలున్న ఓ పది ఫైనాన్స్ సంస్థలు ప్రత్యేక కౌంటర్‌లు తెరిచి ఆటో దరఖాస్తులను అప్‌లోడ్ చేయిస్తున్నారు. వీరు చెప్పిన వారికే ఆటో అందేలా అటు ఆర్టీఏ అధికారుల నుంచి సైతం అనుమతులిప్పిస్తున్నారు. దీంతో సగటు ఆటో జీవి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. కాగా, నగరంలో మూడు షోరూంల్లో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు తనిఖీలు చేసి దరఖాస్తు వివరాలు సేకరించారు.

- రేవంత్ సర్కార్‌లో ఆదినుంచి కష్టాలే ..

ఆటో అంటే రోడ్డెక్కి ప్రయాణికులను గమ్యానికి చేర్చి వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించడం. రాత్రింబవళ్లు కష్టపడితే వచ్చే ఆ ఆదాయంతో అటు కుటుంబాన్ని ఇటు పిల్లల చదువును నెట్టుకురావాలి. అందుకే ఆటో నడుపుకోవడానికి చాలా మంది ముందుకు వస్తుంటారు. అయితే ఈ మధ్యతరగతి బండిపై కొంతమంది ఫైనాన్షియర్లు కోట్ల రూపాయల దందా చేస్తున్నారు. కుటుంబాన్ని పోషించడం కోసం బతుకుబండిని నడుపుకోవాలనుకునే సగటు ఆటో డ్రైవర్‌కు రేవంత్ సర్కార్ పాలనలో ఆది నుంచి కష్టాలే మొదలయ్యాయి.

ఉచిత బస్సు తీసుకొచ్చి ఆటో ఉపాధిని ముంచేసిన ప్రభుత్వం.. తాజాగా గ్రేటర్‌లో 10వేల కొత్త ఆటోలకు అనుమతినిస్తూ జీవో 263 తీసుకొచ్చింది. అయితే ఈ జీఓకు విరుద్ధంగా షోరూం నిర్వాహకులు, ఫైనాన్షియర్లు ఆటోల కొనుగోలు ప్రక్రియను చేపట్టడంతో ఆటో డ్రైవర్లు మళ్లీ మోసపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ జీవో ప్రకారం సీఎన్జీ, ఎల్‌పీజీ ఆటోలను మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. కానీ పెట్రోల్‌తో కూడిన సీఎన్జీ, ఎల్‌పీజీ ఆటోలను విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని ఓఆర్ఆర్ లోపల పెట్రోల్, డీజిల్ ఆటోలు ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినా క్షేత్రస్థాయిలో రవాణా శాఖ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం వారికి చెల్లింది.

మా బతుకులతో ఆడుకుంటున్నరు

ఫైనాన్షియర్ల మా బతుకులతో ఆడుకుంటున్నారు. మేం బతుకు కోసం ఆటో కొనుగోలు చేయాలనుకుంటే వారు మాపై దందా చేయాలనుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీఓను ప్రైవేట్ వ్యక్తులు శాసించడం ఏంటి? అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఇప్పటికే 14వేల ఆటోలు గుప్పెడు మంది చేతుల్లోకి వెళ్లిపోయాయి. అవన్నీ కమీషన్ల మీదనే జరిగాయి. వెంటనే వాటిని రద్దు చేసి మళ్లీ అధికారుల సమక్షంలో ప్రక్రియ చేపట్టాలి. మాలాంటి సగటు ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి.

%-% కిషన్, ఆటోడ్రైవర్

- అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నరు

ఆర్టీఏ అధికారులు నిర్వహించాల్సిన ప్రక్రియను డీలర్లకు ఇవ్వడంలో మతలబు ఏంటి? ఒక్క ఆటోపై మా నుంచి అదనంగా రూ.70 వేలు వసూలు చేస్తున్నారు. లక్ష రూపాయల డౌన్ పేమెంట్ కట్టించుకొని.. రెండు నెలలు కిస్తీ ఆలస్యమైతే డ్రైవర్‌ను పక్కకు తోసేసి బండి లాక్కుంటున్నారు. అదే బండిని మరొకరికి రూ.7లక్షల వరకు విక్రయిస్తున్నారు. ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండా దరఖాస్తులు అప్‌లోడ్ చేయాలని జీఓ చెబుతున్నా.. షోరూంలు మాత్రం అప్‌లోడ్ చేయడానికి రూ.5వేల వరకు వసూలు చేశారు.

-శంకర్, ఆటోడ్రైవర్

# కేసముద్రం లో ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్.






**- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**

సత్యమేవ జయతే - కేసముద్రంకేసముద్రం : విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ అన్నారు.బుధవారం కేసముద్రం మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, కల్వల టీఎస్ పాఠశాలలను తరగతులు బహిష్కరించి బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న నేటికీ విద్యా శాఖ మంత్రిని కేటాయించకపోవడం అనేది చాలా బాధాకరమని, ఈ దేశానికి రేపటి భావి భారత పౌరులు విద్యార్థులే కాబట్టి వాళ్లకి కావాల్సినటువంటి మౌలిక సదుపాయాల్ని కల్పించాలన్న వారి సమస్యల పరిష్కారం కావాలన్నా విద్యాశాఖ మంత్రి అనే వాళ్ళు ఉండాలి కానీ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి దగ్గరనే విద్యాశాఖ విద్యాశాఖను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరించకపోవడం చాలా విచారకరమని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూత బడిన ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఓపెన్ చేయాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుండి తీర్మానం పంపాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు పర్యవేక్షించాలని, పెండింగ్లో ఉన్నటువంటి మిస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముదురకోల.అనిల్, పవన్ కళ్యాణ్, తోట. విగ్నేష్, నిరుటి. రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ ప్లేయర్స్ కు బహుమతుల ప్రధానం



సత్యమేవ జయతే/ నర్సాపూర్: ఫుట్ బాల్ క్రీడలో జిల్లా నుంచి రాష్ట్రస్థాయిలో పోటీపడి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా అధికారులు బుధవారం బహుమతుల ప్రధానం తో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంవో సుదర్శనం, జిల్లా స్పోర్ట్స్ సెక్రెటరీ నాగరాజు, కోచ్ భాగ్య, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ఆఫీసర్లు మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నాగుల పల్లి గ్రామం నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికై పోటీపడిన సహస్రను అభినందిస్తూ మెమొంటోను అందజేశారు. క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఫుట్ బాల్ క్రీడాలో నైపుణ్యంతో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తో పాటు, కోచులు, ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల సమావేశం



మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ గారి ఆధ్వర్యంలో,మండలంలో గల వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది,లిప్రజా ప్రభుత్వం,గౌ శ్రీ మంత్రివర్యులు,దామోదర్ రాజనర్సింహ సార్ గారు చేస్తున్న,గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను%డ%ప్రభుత్వ సంక్షేమ పథకాలను.ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోని వెళ్లాలని,అలాగే రాబోయే స్థానికసంస్థ ఎన్నికలలో విజయం దిశగా కృషి చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో,%టావీజ% చైర్మెన్.మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు.గ్రామ శాఖ అధ్యక్షులు.యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం లో కమీషనర్ అధ్యక్షతన సీజనల్ వ్యాదులు, దోమల నివారణకు తిసుకోవలిసిన చర్యలు, గురించి కార్యక్రమం, జరిగింది వర్షకాలం పాఠశాలలు మరియు హాస్టళ్ల సందర్శించడం అక్కడ ఆహార సౌకర్యాలు మరియు పరిసరాలు తనిఖీ చేయడం గురించి , వార్డ్ అధికారులకు,తెలిపారు శానిటరీ జవాన్ల కు అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయనైనది ఇట్టి కార్యక్రమము లో మేనేజర్, శానిటరీ ఇన్స్పెక్టర్,యేసు దాస్ పర్యావరణ ఇంజనీర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం

## పెద్దపీట : ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "మహాలక్ష్మి మహిళా ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా ఈరోజు పరిగి బస్టాండులో నిర్వహించిన వారోత్సవాలలో పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే .రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాల్ని అమలు చేస్తోంది.అందులో ప్రధానమైనది "మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం", దీని ద్వారా ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించారు అని, అదేవిధంగా పరిగి నియోజకవర్గంలో ఒక కోటి 29 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని అన్నారు.మహిళల అభివృద్ధి లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదు.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా అనేక సంక్షేమ పథకాలు చేపడుతోంది.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గింది.మహిళలందరికీ ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, మహాలక్ష్మి పథకం, అమ్మ ఆదర్శ కమిటీ, మహిళలు ఆర్థిక రంగాల్లో డ్వాక్రా సంఘాల రుణాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు, పచ్చళ్ళు తయారీ కేంద్రాలు వంటి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని పథకాలతో మహిళల జీవితాల్లో మార్పు తెస్తున్నాం," అని అన్నారు.పరిగి బస్టాండ్ అభివృద్ధికి దిశగా గతంలోనే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పలు చర్యలు చేపట్టానని,పరిగి బస్టాండ్ ని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.లి

## హత్నూరలో జ్ఞాన కేంద్రం ప్రారంభం.





సత్యమేవ జయతే/హత్నూర: మండల కేంద్రమైన హత్నూరలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించినట్లు గ్రామ ఉపాధ్యక్షులు శ్రీధర్ గళ్ళ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాన కేంద్రం విద్య అభివృద్ధికి యువతకు మార్గ నిర్దేశాలకు సేవలు అందిస్తుందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కంప్యూటర్, మౌలిక సదుపాయాలు ప్రేరణాత్మక శిక్షణలు అందించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవి, లక్ష్మణ్, దుర్గేష్, ఎల్లయ్య, దశరథ్, శేఖర్, పోచయ్య, నరేందర్, శ్రీధర్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణ బిఎంఎస్ ధ్యేయం.



సత్యమేవ జయతే/హత్నూర:కార్మిక హక్కుల పరిరక్షణ లో బి ఎం ఎస్ ముందుంటుందని జనరల్ సెక్రెటరీ వి. ప్రభు అన్నారు. బుధవారం బి ఎం ఎస్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హత్నూర మండలంలోని గుండ్ల మాచునూరు గ్రామ శివారులో గల ఆర్చ్ ఫార్మ్ ల్యాబ్ పరిశ్రమలో భారతీయ మజ్దూర్ సంఘ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎం ఎస్ సంస్థాపకులు శ్రద్ధేయ దత్తోపంత్ ఠేంగ్డేజీ చూపిన బాటలలో కార్మికులు నడువలని కార్మికులకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు సంబంధం లేకుండా కులమతాలకు అతీతంగా బి.ఎం.ఎస్ ను స్థాపించారని, కార్మికుడు కార్మిక నాయకుడిగా ఉండాలని చిట్టచివరి కార్మికునికి పూర్తి న్యాయం జరగాలన్నదే బి ఎం ఎస్ సిద్ధాంతమని అన్నారు. దేశంలోని కార్మికులందరికీ భారతీయ మజూర్ సంఘ్ ఒక్కటే శ్రీరామరక్ష అన్నారు. అందుకే జాతీయ కార్మిక సంఘాల్లో మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి, రాచయ్య, మురళి, పరిశ్రమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు . అర్ధ. సుధాకర్ రెడ్డి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు . గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ బస్ స్టాండ్ లో డిపో మేనేజర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ 6680 కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైనా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ . అర్ధ. సుధాకర్ రెడ్డిఈ సందర్భంగా ఈ కార్యక్రమం లోపాల్గొన్న వికారాబాద్ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు, పాల్గొన్నారు.

భగ్గుమంటున్న బంగారం ధర.. రూ.1.10 లక్షలు దాటనుందా? వెండి ధర వింటే షాకవుతారు!
%+శీశ్రీ౧ ్రాతీఅఎవ%: భారతదేశంలో బంగారం, వెండి ధరలు ఎక్కువగా అంతర్జాతీయ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. దీనితో పాటు, రూపాయి-డాలర్ మారకం రేటు కూడా పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడి, ప్రపంచ ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, భారతీయ కొనుగోలుదారులకు..

## భగ్గుమంటున్న బంగారం ధర.. రూ.1.10 లక్షలు దాటనుందా? వెండి ధర వింటే షాకవుతారు!



దేశంలో బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. తగ్గేదేలే అంటూ పరుగులు పెడుతోంది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. స్టాకిస్టులు కొనుగోళ్లు చేయడంతో బుధవారం వెండి కిలోకు రికార్డు స్థాయిలో పెరిగి కిలో వెండి ధర.1,18,000కు చేరుకుంది. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,040 పెరిగి రూ.1 లక్షా2,330లకు చేరుకుంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములకు రూ.950 పెరిగి రూ.93,800కు చేరుకుంది. ప్రపంచ అనిశ్చితి, పారిశ్రామిక డిమాండ్ పెరుగుదల కారణంగా బంగారం, వెండి ధరల్లో ఈ పెరుగుదల జరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం 10 గ్రాములకు రూ.1,040 పెరిగి రూ.1,02330కి చేరుకుంది (అన్ని పన్నులతో సహా). గత ట్రేడింగ్ సెషన్‌లో ఇది 10 గ్రాములకు రూ.1,01,020 వద్ద ముగిసింది. అంటే బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే రానున్న రోజుల్లో తులం బంగారం ధర లక్షా 10 వేలు దాటవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.భారతదేశంలో బంగారం, వెండి ధరలు ఎక్కువగా అంతర్జాతీయ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. దీనితో పాటు, రూపాయి-డాలర్ మారకం రేటు కూడా పెద్ద ప్రభావాన్ని చూపుతుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడి, ప్రపంచ ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, భారతీయ కొనుగోలుదారులకు ధరలు ఖరీదైనవి అవుతాయి. దీనితో పాటు, వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణ ధోరణులు కూడా ధరలను ప్రభావితం చేస్తాయి. సాధారణంగా బంగారం, వెండి ధరలు ఒకే దిశలో కదులుతాయి. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉన్నప్పుడు, వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు, ఈ విలువైన లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. ఇది ధరలను కూడా పెంచుతుంది.

## దేశంలో అత్యంత చెత్తగా ఉండే రైళ్ల గురించి మీకు తెలుసా..?

%×అ౧ఋఅ ౼ఋఅశ్రీఋఎం%: ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా?ఆర్టిసి బస్సుల్లో ఎంత చెత్తవేసినా, ఎంతలా పాడుచేసిన నిమిషాల్లోనే క్లీన్ చేసుకోవచ్చు. కానీ రైళ్లు ఇలాకాదు.. పదుల సంఖ్యలో బోగీలు ఉంటాయి. ఒకేసారి వేల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులలో బాధ్యత కొరవడితే రైళ్లన్ని చెత్తగా మారుటాయి. భారత రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? అనే సందేహం వస్తుంటుంది. మరి అలాంటి మురికి రైళ్లు ఏవో తెలుసుకుందాం..

ఈ రైలు మురికిగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు దాని పరిశుభ్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023 లో రైల్వేలకు పరిశుభ్రతకు సంబంధించి 61 ఫిర్యాదులు వచ్చాయి. మీరు ఈ రైలులో టికెట్ బుక్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే ఆలోచించడం చాలా ముఖ్యం. ఈ రైలు ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి బీహార్‌లోని జోగ్ బాని రైల్వే స్టేషన్ మధ్య రాకపోకలు సాగిస్తుంటుంది.బీహార్ %-% పంజాబ్ వంటి ప్రధాన రాష్ట్రాలను కలిపే కీలకమైన రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలులో చాలా సౌకర్యాలు లేవు. రైళ్లలో కనీస సదుపాయాలు సైతం ఉండవు. మురికి టాయిలెట్లు, మురికి క్యాబిన్లు వంటివి దర్శనమిస్తుంటాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తుంటే మురికి సీట్లలో కూర్చున్నట్లు ఉంటుంది. ఈ రైలులో ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం కనిపిస్తుంటుంది. నాన్ స్టాప్‌గా ప్రయాణించే ఈ రైలులో శుభ్రం చేయడానికి కనీసం సమయం ఉండదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది.ఈ రైలు కూడా మురికి రైళ్ల జాబితాలో చేరింది. ఎందుకంటే ఈ రైలులోని శుభ్రత గురించి చాలా మంది ఫిర్యాదు చేశారు. ముంబై నుంచి జమ్ముకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి రాకపోకలు రైలులో ఎంతో మంది యత్రికులు ప్రయాణిస్తుంటారు.ఈ రైలు పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ నుంచి త్రిపురలోని అగర్తల మధ్య నడుస్తుంది. ఈ రైలు కూడా మురికిగా ఉంటుంది. దీనిపై కూడా ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ రైలులో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. ఇందులో ప్రయాణిస్తుంటే మునికిలో కూర్చున్నట్లు ఉంటుంది. సీట్లు అన్ని కూడా మురికిగా ఉంటాయి.రాజస్థాన్‌లోని అజ్మీర్ నుండి జమ్మూ కాశ్మీర్ లోని జమ్ముతావి వరకు నడిచే ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ మూడు నాలుగు రాష్ట్రాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పైగా ప్రయాణం చేస్తుంది. ఈ రైలు పూర్తిగా దుర్గంధంగా ఉంటుంది. ఎక్కడ చూసినా అపరిశుభ్రతే దర్శనమిస్తుంది. దుర్వాసన వెదజల్లుతుంది. దేశంలోనే అపరిశుభ్రమైన రైళ్లల్లో ఇది ఒకటి.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య"....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.
చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" ప్రజాపాలన లో భాగంగా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.... ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు.
అనంతరం నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మజూరైన %=౦%.7,36,000/- (రూపాయలు ఏడు లక్షల ముప్పైఆరు వేలు)లి విలువ గల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ సీఎం ఆర్ ఫ్ చెక్కులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన, చేస్తున్న మోసాలతో ప్రజలు విసిగిపోయారు...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జరిగిన వికారాబాద్ నియోజకవర్గ పార్టీ నాయకుల సమావేశంలి లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి , ఎమ్మెల్సీ మధుసూధనాచారి. గారు, మాజీ ఐ పి ఎస్ అధికారి ప్రవీణ్ కుమార్. మరియు మాజీ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌లి
ఈ సమావేశంలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని మండలాల నుండి వివిధ (కాంగ్రెస్, బీజేపీ మరియు బి ఎస్ పి పార్టీల నుండి దాదాపు 300 మంది నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

ముఖ్యంగా దుర్గంచెరువు మల్లేశం మరియు సుందరి అనిల్‌లి మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న కోట్ పల్లి మరియు బంట్వారం మండలాల నుండి ఎక్కువ సంఖ్యలో. బి. ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది.
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన, చేస్తున్న మోసాలతో ప్రజలు విసిగిపోయారు.
రాష్ట్రంలో మళ్ళీ కెసిఆర్ గారు వస్తేనే ఈ ప్రజావ్యతిరేక పాలన అంతం అవుతుంది.
కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీల మీద ప్రజలకు నమ్మకం పోయింది. ఇప్పుడు ప్రజలందరి చూపు కెసిఆర్ గారి పైనే ఉంది.
వికారాబాద్ నియోజకవర్గంలో.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుండి భారీ ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరబోతున్నారు.

ఈ సమావేశంలో మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ , బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జర్నలిస్టుల ఐక్యవేదిక జేపీసీ ఆత్మీయ సమ్మేళనం

**రాజకీయ నాయకులకు పార్టీలకతీతంగా బీసీ జర్నలిస్టు ఏకం కావాలి: నీలకంఠ ముదిరాజ్**

**రాజకీయ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకుందాం**

**బీసీ రిజర్వేషన్ అమలుకై పోరాటం చేద్దాం**

**బీసీల రాజ్యాధికారం సాధిద్దాం**

**మనమెంతో మన వాటా అంతా, బీసీల సత్తా చూపిద్దాం**

**బీసీ జర్నలిస్టులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి**

**బీసీ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలల్లో ఫీజు రాయితీకి ప్రభుత్వం చొరవ చూపాలి.**



సత్యమేవ జయతే, జూలై 23, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర బిసి జర్నలిస్టు జేపీసీ ఆధ్వర్యంలో బిసి జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం మరియు భవిష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి జేపీసీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల నీలకంఠం ముదిరాజ్, కొత్త లక్ష్మణ్ పటేల్ మున్నూరు కాపు,యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కృష్ణ,అమర్ పద్మశాలి, బిసి కులాల జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి జర్నలిస్టులు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. రాజకీయ నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చే జర్నలిస్టులు మన బాగు గురించి నిర్ణయాలు తీసుకోవడం లేదని అన్నారు. రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే బిసి ల అందరిని గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు.చట్ట సభల్లో మన గొంతు వినిపించడానికి బీసీ కోటా కింద జర్నలిస్ట్ కు ఎమ్మెల్సీ గా ప్రతి రాజకీయ పార్టీ బీసీ నాయకులకు అవకాశం ఇవ్వాలని, పార్టీలకు అతీతంగా బీసీ జర్నలిస్టును ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో బీసీ జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవిని ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీసీ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రైవేటు కళాశాలలో 50% రాయితీ కల్పించాలని, అక్రిడేషన్ కార్డు మరియు హెల్త్ కార్డు, పత్రికలు మరియు యూట్యూబ్ ఛానల్ ను ప్రభుత్వం గుర్తించి అక్రిడేషన్ కార్డు కేటాయించాలని ఏబిసిడి వర్గీకరణ తీసివేయాలని బీసీ జర్నలిస్ట్ నాయకులు డిమాండ్ చేశారు. మనమెంతో మన వాటా అంతా అని రాజకీయంగా ఆర్థికంగా బీసీ నాయకులు ఎదగాలని, అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలని అన్నారు. రాజకీయంగా బీసీ నాయకులు ఉన్నత పదవిలో ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు అతీతంగా బీసీ జర్నలిస్టులు, బీసీ కుల సంఘాలు అందరూ ఐక్యంగా ముందుకు రావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి చోట బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పై ఉన్నదని, జర్నలిస్టు మిత్రులు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీసీ జర్నలిస్టుల సత్తా చూపాలని ఈ సందర్భంగా బీసీ జర్నలిస్టు నాయకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బిసి జర్నలిస్ట్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, సుగ్రీవుడు ముదిరాజ్, వై.నర్సింలు ముదిరాజ్ , పాండు రంగం ముదిరాజ్,సిద్ధులు,వేణు గోపాల్, కిరణ్, సతీష్ ముదిరాజ్, బాపట్ల కృష్ణమోహన్, రంజిత్ ముదిరాజ్,ఓంకారం సంతోష్ రాజ్ , శివ కుమార్, శివ ముదిరాజ్ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి బిసి సంఘాల జేపీసీ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గీతా జయంతి సందర్భంగా..

# గీతామృత స్నానం

**'సకృద్ గీతామృత స్నానం సంసార మల నాశనం' అని 'గీతా మహాత్మ్యం' పలుకుతున్నది. అంటే, 'భగవద్గీత' అనే అమృత జలంతో స్నానం చేసేవారికి సంసార మలం నశించిపోతుంది. కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాలే మనిషికి ఆరు శత్రువులు. వాటివల్లనే శోకమోహాలు కలుగుతాయి. ఫలితంగా జన్మమృత్యు పరంపర కొనసాగుతుంది. 'గీతామృత స్నానం' ఆ సంసార మలాన్ని తొలగిస్తుంది. 'గీతా గంగోదకం పీత్వా పునర్జన్మ నవిద్యతే' అనికూడ 'గీతా మహాత్మ్యం' పలికింది. అంటే, గీతా గంగాజలాన్ని తాగేవారికి పునర్జన్మే ఉండదు.**





శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం' మధ్యమధ్యలో దాని మహిమను పదేపదే చెప్పాడు. 'ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే'. 'అర్జునా! నువు నాపట్ల ఏనాడూ అసూయ లేనివాడవు. కనుక, ఈ పరమగుహ్యామైన జ్ఞానాన్ని, అనుభూతిని నేను నీకు చెబుతున్నాను' (భగవద్గీత: 9-1) అన్నాడు.

అంటే, 'గీతా సందేశం అత్యంత రహస్యమైందని, అసూయా రహితుడైన కారణంగా అర్జునునికి తాను చెబుతున్నానని' భగవంతుడు అన్నాడు. 'పరం భూయ ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్' (భగవద్గీత: 14-1) అని మరొక చోట అన్నాడు. అంటే, 'దేనిని తెలిసికొని మునులందరు పరమసిద్ధిని పొందారో.. ఆ సమస్త జ్ఞానంలో ఉత్తమమైన, పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని తిరిగి నేను చెప్పబోతున్నాను'.

**ఇదే గీతా మహిమ.**

భగవంతుడు చేసిన గానమే భగవద్గీత. 'యుద్ధంలో బంధుమిత్రులను, గురువులను వధించి పొందే విజయం తనకు వద్దని' అర్జునుడు తీవ్ర దుఃఖితుడై కర్తవ్య విముఖతను ప్రదర్శించాడు. అప్పుడు అతనిలో తిరిగి 'కర్తవ్య పరాయణత్వాన్ని' నింపడానికి శ్రీకృష్ణ భగవానుడు చేసిన గానమే 'భగవద్గీత'. అది విన్న అర్జునుడు తన మోహాన్ని, దుఃఖాన్ని, సందేహాలను విడిచిపెట్టి యుద్ధం చేశాడు. చివరకు సంపూర్ణ విజయం సాధించాడు. అందుకే, భగవద్గీత 'విజయగీతి'గా ప్రఖ్యాతి చెందింది. ఇది అర్జునుణ్ని 'అనూహ్య విజయం వైపు'కు నడిపించింది. మానవాళిని కూడా ఓటమినుండి విజయం వైపుకు నడిపించే దివ్య సందేశమే 'భగవద్గీత'.

**సంపూర్ణ వెలుగులు**

సందేహాలు, సమస్యలు చుట్టుముట్టినప్పుడు మనిషి తనకంటే ఉన్నతుడైనవాడని భావించే మరొక మనిషిని ఆశ్రయిస్తాడు. ఆ వ్యక్తి పలికే సలహాలను పాటించే ప్రయత్నమూ చేస్తాడు. అతడు బద్ధుడై ఉంటాడు కనుక, అతని మాటలు పూర్తిగా లాభకరమవుతాయనీ చెప్పలేం. మనిషి సత్త్వరజస్తమో గుణాలతో బంధితుడై ఉంటాడు. 'జన్మమృత్యు జరావ్యాధుల'నే నాలుగు కష్టాలతో బంధితుడై ఉంటాడు. ఆకలిదప్పులు వంటి ఆరు క్లేశాలూ అతణ్ణి కట్టి పడేస్తాయి. అన్నిటికీ మించి అతడు నాలుగు దోషాల నడుమ బంధితుడై ఉంటాడు. అవి: పొరపాట్లు చేయడం (ప్రమాద), మోహానికి గురికావడం (భ్రమ), అసమగ్రమైన ఇంద్రియాలను కలిగి ఉండటం (కరణ పాటవ), మోసప్రవృత్తిని కలిగి ఉండటం (విప్రలిప్స). ఇవి బద్ధమనిషిని పీడించే నాలుగు దోషాలు. అందుకే, అతడు పలికే మాటలు సంపూర్ణం, కాలాతీతం, సార్వజనీనం కాలేవు. అయితే, భగవంతుడు పూర్ణుడు, గుణాతీతుడు, నాలుగు దోషాలకు అతీతుడు కాబట్టి, ఆయన వాక్కు కాలాతీతం, దేశాతీతమై ఉంటుంది. సర్వకాల సర్వావస్థలకూ అది అన్వయమవుతుంది. భగవద్వాణియైన భగవద్గీత ఈ రకంగానే 'కాలాతీత సందేశం' అయింది. 'శ్రుణు మే పరమం వచః. నా ఉత్తమమైన సందేశాన్ని విను' అని శ్రీకృష్ణుడు అర్జునునికి గీతా సందేశం మధ్యలో చెప్పాడు. భగవద్వాణి మనకు జీవితంలో సంపూర్ణ వెలుగులను ప్రసాదిస్తుంది.

**మూడు రహస్య జ్ఞానాలు**

'భగవద్గీత'లో మూడు రహస్యాలు వున్నాయి. అవి: రహస్యం, రహస్యతరం, రహస్యతమం. 'ఈ జగత్తులో తాను అవ్యక్త_రూపంలో వ్యాపించి ఉన్నానని' శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం'లో చెప్పాడు. ఇది రహస్య జ్ఞానం. ప్రతి జీవి హృదయంలో తాను పరమాత్ముని రూపంలో నిలిచి ఉండి, అతని జీవనగతులను నిర్దేశిస్తున్నానని, ఎవరైతే ఆ రూపాన్ని శరణు పొందుతారో వారు పరమశాంతిని, పరమపదాన్ని సైతం పొందగలరని' గీతాచార్యుడు ఉద్ఘాటించాడు. ఇది 'రహస్యతర' జ్ఞానం. అయితే, తననే స్మరించడం, తనకు భక్తులు కావడం, తనను పూజించడం, నమస్కరించడమనేది 'రహస్యతమ' జ్ఞానమని శ్రీకృష్ణుడు అన్నాడు. 'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ. సమస్త ధర్మాలను త్యజించి కేవలం నన్ను శరణు పొందు' అని శ్రీకృష్ణుడు పలికిన విషయమే 'రహస్యతమ' జ్ఞానం.

**అణువణువునా భగవత్ప్రేమ**

భగవంతుడు నిరాకార బ్రహ్మ రూపంలో సర్వత్రా వ్యాపించి ఉన్నాడనే 'రహస్యజ్ఞానం' ద్వారా మనిషి పాపభీతితో జీవిస్తాడు. నిజానికి ధర్మాచరణలోనే ఉంటాడు. పుణ్యకార్యాలనే చేపడతాడు. ఆ విధంగా అతని జీవితం పురోగమిస్తుంది. సకల జీవుల హృదయాలలో ఉన్న పరమాత్మని రూపజ్ఞానమే 'రహస్యతర' జ్ఞానం. దానిని తెలుసుకోవడం ద్వారా మనిషి జగత్తులో అభయత్వాన్ని పొందుతాడు. తన కార్యాలలో నిశ్చయంగా విజయాన్ని సాధిస్తాడు. సర్వదా ఉన్నత జన్మలనే పొందుతాడు. బుద్ధిమంతుడు కోరుకునేవి ఇవేగా! ఇక సచ్చిదానంద విగ్రహుడైన శ్రీకృష్ణుని గురించి సంపూర్ణంగా తెలుసుకొని, ఆయనను శరణాగతి పొందడం ద్వారా మనిషి మానవజన్మను సఫలం చేసికొని, మోక్షాన్ని పొందుతాడు. భగవత్ప్రేమను తన అణువణువులోనూ నింపుకొంటాడు. సకల మానవాళికి శ్రేయోభిలాషి అవుతాడు. తరతరాలకు మార్గదర్శకుడవుతాడు. ఈ 'రహస్యతమ' జ్ఞానాన్ని తెలుసుకొన్న వారికి 'రహస్య, రహస్యతర జ్ఞానాల వల్ల కలిగే ప్రయోజనాలు కూడా నిశ్చయంగా కలుగుతాయి.

**అనివార్యం.. గీతా శ్రవణం!**

మనిషి బతికి ఉండాలంటే శ్వాస తీసుకోవడం అనివార్యం. అది ఇష్టముంటే చేసేది, ఇష్టం లేకపోతే ఆపే పని కాదు కదా. అలాగే, మానవజన్మను సఫలం చేసుకొని, ఇహపరాలలో విజయం సాధించాలంటే భగవత్సందేశ రూపంలోని 'భగవద్గీత'ను విని, ఆచరించవలసిందే. వినకపోతే వినాశనం తప్పదని గీతాచార్యుడే హెచ్చరించాడు. 'నువు నాపట్ల చిత్తం కలవాడవైతే నా అనుగ్రహంతో జీవితంలోని అన్ని ఆటంకాలనూ దాటుతావు. కానీ, నా మాటలు వినకుండా, నేను చెప్పినట్లు చేయకుండా, నీ ఇష్టప్రకారం పనిచేస్తే.. నశిస్తావు' (భగవద్గీత: 18-58) అని శ్రీకృష్ణుడు తీవ్రంగా పలికాడు. కాలాతీతమైన గీతా సందేశాన్ని ప్రామాణిక పరంపరలో తెలుసుకొని, నేర్చుకొని నిత్య జీవితంలో ఆచరించాలి. గీతా సంస్కృతిని అలవరచుకోగలిగితే సర్వాభీష్టాలను పొందగలం. జీవితంలోని సర్వరంగాలలోనూ విజయాలను సాధించగలం. ఈ స్వానుభవంతో గీతాసందేశ మహిమను సమస్త ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. అప్పుడు ప్రపంచ జనులంతా సుఖజీవులవుతారు. సర్వేజనా సుఖినోభవంతు!

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.

'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్



– కఠోపనిషత్ (2.2.13)

జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.

సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలతో 1 రామ నామం, 3 రామ నామాలతో 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలతో 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12౦ఔ 16 రామ నామాలతో 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలతో 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలుౌ 16,000 %ఇ% 108ౌ 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలతో 17,28,000%ఇ% 16ౌ 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

# గజకర్ణ - గోకర్ణ విద్యలు



పరకాయ ప్రవేశ విద్య తెలిసిన శరభుడు, ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుడు.. రత్నాకర మహారాణి కాంతిసేనవల్ల మోసపోయారు. వీరసేనుడనే మహారాజును ఆశ్రయించారు. మహేంద్రజాల విద్య తెలిసిన వీరసేనుడు సైతం కాంతిసేన వల్ల పరాభవం పొందాడు. దాంతో టక్కు- టమార విద్యలు తెలిసిన గజదొంగలను కాంతిసేనపై ఉసిగొల్పాడు వీరసేనుడు.మరోసారి టక్కరి, టమారి రత్నాకర నగరానికి వెళ్లారు. అంతకుముందు వచ్చిన వీరసేనుడి లాంటివాళ్లకు ఆశపెట్టినట్లే.. వీళ్లను కూడా పెళ్లి చేసుకుంటానని మోసపుచ్చింది కాంతిసేన. పెళ్లికి ముందే విద్యలను ధారపోయాలని నియమం పెట్టింది. ఆనక పెళ్లి మాట పక్కనపెట్టి.. ఖైదులో పెట్టించింది.ఆ ఉదంతంతో వీరసేనుడికి పట్టుదల పెరిగింది. కాంతిసేన వద్దనున్న విద్యలకంటే పైస్థాయి విద్యలు కలవారిని ఆశ్రయించి, ఎలాగైనా ఆమెను పరాభవించాలని దీక్ష పూనాడు. శాంబరీ విద్యలు నేర్చిన వారిని వెతుక్కుంటూ దేశాటనం చేయసాగాడు.ఒక అగ్రహారంలో అతనికి జలంధరుడనే బ్రాహ్మణుడు లభించాడు. ఆయనకు గజకర్ణ- గోకర్ణ విద్యలు తెలుసు. మాయా విద్యల్లో ఆ రెండిటికీ పైన విద్యలు లేవు. కానీ, జలంధరుడు మహాతపశ్శాలి. ఆయన తన విద్యలను ఎవరిపైనా ప్రయోగించడు. పరుల సొమ్ముకోసం ఆరాటపడడు. తనకు కలిగినంతలో అందరికీ ఉపకారం చేస్తాడు. పైగా వృద్ధుడు.ఆయనకు కామందకుడనే కుమారుడు ఉన్నాడు. తండ్రి సకల విద్యాకోవిదుడు కాగా, కొడుక్కు మాత్రం చదువు అబ్బలేదు. వీరసేనుడు అతనితో పదిరోజులు స్నేహం చేశాడు. ఒకనాడు..

"మిత్రమా! ఇంతకాలం నువ్వు పెళ్లి చేసుకోలేదేం?! నీకు పిల్లనిస్తామని ఎవరూ రాలేదా?" అని అడిగాడు వీరసేనుడు.

"నాకు నచ్చిన పిల్ల ఇంతవరకూ దొరకలేదు" అని కామందకుడు సమాధానం ఇచ్చాడు.

"నా ఎరుకలో నీకు తగిన సంబంధం ఉంది. ఆమె రత్నాకర నగరానికి మహారాణి. అందంలో రంభ. విద్యలలో సరస్వతి" అని వీరసేనుడు ఇంకా ఏదో చెబుతుండగానే.. "అలాంటి పిల్లే కావాలి.. నాకు అలాంటి పిల్లే కావాలి!" అన్నాడు కామందకుడు.

"కానీ, ఆమెకు పరకాయ ప్రవేశం, మహేంద్రజాలం వంటి విద్యలు తెలుసు. నువ్వు మీ తండ్రిగారిని అడిగి, గజకర్ణ %--% గోకర్ణ విద్యలు సంపాదించుకో. ఆ తరువాత ఆమెను జయించి, పెళ్లాడటం ఎలాగో నేను చెబుతాను" అని వీరసేనుడు ప్రబోధించాడు.

దాంతో కామందకుడు తండ్రి వద్దకు వెళ్లి.. కాంతిసేన గురించి చెప్పాడు. తనకు రెండు విద్యలూ ఇమ్మని అడిగాడు.

"మనకు రాచకన్యలు ఎందుకు నాయనా?! నీలాంటి అల్పప్రజ్ఞావంతుడు అందలం ఎక్కాలని ఆశ పడకూడదు. దొరికిన దాంట్లో సంతృప్తి పడటం నేర్చుకో" అని నచ్చజెప్పాడు జలంధరుడు.

అయినా కామందకుడు వినలేదు. తనకు విద్యలు ఇవ్వకపోతే, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విసిగిపోయిన జలంధరుడు చివరికి అంగీకరించాడు.

"రెండు విద్యలూ భరించే శక్తి నీకు లేదు. కనుక గజకర్ణ విద్య ఇస్తున్నాను. తెలివి గలవాడవైతే ఆ విద్యతోనే అనుకున్నది సాధించుకోగలవు" అని చెప్పాడు.

కామందకుడు సరేనంటూ వీరసేనుడితో కలిసి రత్నాకర నగరానికి వెళ్లాడు. ఊరి బయట విడిది చేసి.. "నా మిత్రులను మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పుకోవాలి. లేదా మేం తీసుకోబోయే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుంది" అని కాంతిసేనకు వర్తమానం పంపాడు.

కాంతిసేన వెంటనే తన చెలికత్తె అయిన కేసరిణితో తిరుగు సందేశం పంపించింది.

"ఆర్యా! తమముందు మా మహారాణి తన విద్యలను ప్రదర్శించదు. ఇంతకుముందు వచ్చినవారంతా ఆమెను మోసగించబోయి.. వారే మోసపోయారు. దీనిలో ఆమె తప్పేమీ లేదు. ఆమె ప్రస్తుతం మిమ్మల్ని పెళ్లాడటానికి అంగీకరించింది. ఆమెను చేపట్టి, మీ విద్యలను ఆమెకిచ్చి.. ఆమె విద్యలను మీరు గ్రహించండి" అన్నది కేసరిణి.

"గతంలో మీ మహారాణి చేసిన మోసాలన్నీ నాకు తెలుసు. తాళి కట్టిన తరువాత మాత్రమే.. నా విద్యలను ఆమెకిస్తాను" అని జవాబిచ్చాడు కామందకుడు.

"సరే.. ఏర్పాటు చేస్తాను" అంటూ వెళ్లింది కేసరిణి.

పెళ్లినాడు ఒక దాసికి తన వేషం వేసి పంపింది కాంతిసేన. కామందకునికి ఆ వైనం తెలియక దాసి మెళ్లోనే పుస్తె కట్టాడు. వెంటనే తన విద్యను ఆమెకు ధారపోశాడు. వెనువెంటనే ఆ దాసి, ఆ విద్యను కాంతిసేనకు ఇచ్చేసింది. క్షణం ఆలస్యం లేకుండానే కామందకుడు కారాగారం పాలయ్యాడు.

వీరసేనుడు, అతని మిత్రులు హతాశులై.. ఆ వార్తను జలంధరుని చెవిన వేశారు. ఆయన పాపం కన్నీరు మున్నీరుగా విలపించసాగాడు. ఆ సమయానికి అక్కడ జలంధరుని శిష్యుడు రత్నపాదుడనే వాడున్నాడు.

"గురువుగారూ! మీ గోకర్ణ విద్యను నాకు ప్రసాదించండి. ఆ విద్య సాయంతో కాంతిసేనను జయించి, మన కామందకుణ్ని రక్షిస్తాను. అలా చేయలేకపోతే నేను తిమ్మరుసు మనవడినే కాదు" అన్నాడు.

"నాయనా! నువ్వు బుద్ధిమంతుడివి. చెప్పిన పని తప్పకుండా చేయగలవని నాకు నమ్మకం ఉంది. నీకిప్పుడే మంత్రోపదేశం చేస్తాను. ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా కార్యం చక్కపెట్టుకుని రా" అంటూ జలంధరుడు విద్యను ఉపదేశించాడు.

వెంటనే రత్నపాదుడు బయల్దేరి రత్నాకర నగరానికి వెళ్లాడు. గోకర్ణ విద్యా ప్రభావంతో అక్షౌహిణుల కొద్దీ సైన్యాన్ని సృష్టించాడు. భేరీ భాంకారనాదాలతో సేనావాహిని నగరాన్ని ముట్టడిస్తున్నట్లు మాయ కల్పించాడు.

ఉరుములేని మెరుపులా వచ్చిపడ్డ ఉపద్రవానికి పౌరులందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, పారిపోవడం మొదలుపెట్టారు. కాంతిసేన, 'ఇదంతా నిజం కాదు. ఎవరూ భయపడవద్దు'.. అని అందరికీ నచ్చజెప్పింది. కానీ, ఎవరికీ ధైర్యం చాలలేదు.

కొద్దిసేపటికి సైన్యాలన్నీ మాయమైపోయాయి. ఆ అలజడి నుంచి తేరుకునేంతలోపే భూకంపం పుట్టింది. రత్నాకర నగరం బొంగరంలా తిరగసాగింది. ఇళ్లన్నీ కూలిపోతుండగా పౌరులందరూ హాహాకారాలు చేయసాగారు. ఇంత జరుగుతున్నా రత్నపాదుడు ఎవరికీ కనిపించడం లేదు. జరుగుతున్న దానికి కారణం ఏమిటో, ఈ ఉపద్రవాన్ని ఎలా ఎదుర్కోవాలో కాంతిసేనకు అర్థం కావడం లేదు. మరికొద్దిసేపటికి భూకంపం ఆగింది. పడిపోయిన ఇళ్లన్నీ ఎప్పటిలాగే నిలబడ్డాయి.

'హమ్మయ్య!' అనుకునేంత లోగానే ఆకాశం నిండా చిక్కని మబ్బులు కమ్ముకున్నాయి. వర్షానికి బదులుగా పిడుగులు కురవసాగాయి. రత్నాకర నగరం భీకర జ్వాలల్లో చిక్కుకుపోయింది. ఈ మహాప్రళయానికి పౌరులందరూ తల్లడిల్లిపోసాగారు. కలలో వచ్చిన బాధకు ఉలిక్కిపడి మేల్కొనగానే ఏమీ కనిపించని విధంగా.. మళ్లీ కొంతసేపటికి అంతా సద్దుమణిగింది.

పౌరులందరూ కాంతిసేన వద్దకు పోయి.. దీనికి ఎలాగైనా ప్రతిక్రియ చేయాలని మొరపెట్టుకున్నారు.

కాంతిసేన వారికి ధైర్యం చెప్పి.. "మన నగరంలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే జాడలు తీసి రండి" అని నాలుగు దిక్కులకూ దూతలను పంపించింది.

అలా వెళ్లిన దూతలు కొందరికి.. ఒక దేవాలయంలో రత్నపాదుడు కనిపించాడు.

"అయ్యా! మీరెవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?" అని ప్రశ్నించారు.

"నేనెవరైతే మీకెందుకు.. నా జోలి మీకేల?" అంటూ వారిని తిరస్కారంగా తోలేశాడు రత్నపాదుడు.

ఆ దూతలు మహారాణికి వార్త నివేదించారు. అప్పుడామె కేసరిణిని అతని మీద ప్రయోగించింది.

రత్నపాదుడి దగ్గరికి వచ్చిన కేసరిణి.. "ఆర్యా! మీ వేషం చూస్తుంటే భూసురులని తెలుస్తున్నది. మా నగర ప్రజలకు ఆశ్చర్యకరమైన వింతలను కనబరిచినవారు తమరే అనుకుంటాను. మా మహారాణి మీ క్షేమం తెలుసుకుని రమ్మంది" అని చతురంగా మాట్లాడింది కేసరిణి.

కొన్ని విలువైన బహుమతులను కూడా సమర్పించింది. అందుకు రత్నపాదుడు మెత్తబడకుండా.. "ఓహో! నువ్వు కేసరిణివా? మీ మహారాణి ఆతిథ్యానికి సంతోషించాను. మాది దక్షిణ దేశం. దేశాటన చేస్తుంటే మీ ఏలికసాని మాయావిద్యా ప్రాభవాన్ని గురించి అందరూ చెప్పుకోగా విని వచ్చాను. అవును గానీ, నేను చూపించిన వింతలకు, మీ మహారాణి ప్రతిజాలం ఏమీ చేయలేదేం?!" అన్నాడు.

అప్పుడు కేసరిణి వినయంగా.. "అయ్యా! మీ సామర్థ్యం అనన్య సామాన్యమైనది కదా! మీ ప్రభావంలో వెయ్యోవంతు కూడా మా కాంతిసేన వద్ద లేదు. ఇప్పుడామె మిమ్మల్ని వివాహం చేసుకోవాలనే తలంపుతో ఉంది. విద్యలలో తనను ఎవరు ఓడిస్తారో వారినే వివాహం చేసుకుంటానని గతంలోనే ఆమె ప్రతిజ్ఞ చేసింది. కనుక రాజ్యలక్ష్మితోపాటు ఆమెను కూడా చేపట్టండి" అని విన్నవించింది.

రత్నపాదుడు పరిహాసంగా నవ్వి.. "కేసరిణీ! మీ రాజపుత్రిక చరిత్రంతా నేను గతంలోనే విన్నాను. ఇదివరకు చాలామందిని ఇలాగే మోసగించిందట కదా! మీ మాయలో పడటానికి నేను భద్ర శరభులు, శంతన వీరసేనుల వంటివాణ్ని కాను. ఆమె టక్కు - టమారాలు నాముందు చెల్లవు. మర్యాదగా మా గురుపుత్రుణ్ని విడుదల చేయకపోతే, మీ నగరాన్ని నట్టేట్లో ముంచిపోతాను" అన్నాడు.

"ఆర్యా! మీవద్ద నిజం దాచడం ఎందుకు? మేము చాలామంది వంచకులను మోసగించిన మాట నిజమే! తన మాయకు లోబడకుండా మిగిలిన వారినే వివాహం చేసుకోవాలని మా కాంతిసేన కోరిక. మీరు అన్నిటికీ అతీతులు కాబట్టే మిమ్మల్ని వరించింది" అని మరోసారి చెప్పింది కాంతిసేన.

"నేను మీ రాజపుత్రికను పెళ్లాడదలుచుకున్నప్పుడు కదా ఇదంతా. నాకు ఆమెపై అనురాగం లేదు. నాతో వాదించడం మాని, మా గురుపుత్రుణ్ని విడిపించి తీసుకురా" అని హుంకరించాడు రత్నపాదుడు.

కేసరిణి పోయి, కాంతిసేనకు అంతా నివేదించింది. ఆమె మరికొన్ని మాయోపాయాలు పన్ని, రత్నపాదుణ్ని లొంగదీయాలని ప్రయత్నించింది. కానీ, సఫలం కాలేదు. చివరికి కాంతిసేనే స్వయంగా అతని వద్దకు వెళ్లి, నమస్కరించి నిలబడింది.

"ఆర్యా! మీరు ఎరుగని ధర్మాలుండవు. భద్రుడు, శరభుడు ఉత్తమవంశంలో జన్మించిన వారైనా.. ఆ విద్యలకు అర్హులు కారు. టక్కరి %--% టమారి గజదొంగలు. వారి వద్ద మాయా విద్యలుంటే లోకానికి ఎంతటి అపకారమో ఆలోచించారా?! వీరసేనుడు రాజపుత్రుడే అయినా విచక్షణా జ్ఞానం లేకుండా నన్ను అవమానించాలని ప్రయత్నించాడు. ఇక మీ గురుపుత్రుని చాపల్యం మీకు తెలియంది కాదు. వీళ్లందరినీ నేను పరాభవించక పోతే నా రాజ్యాన్ని నేను కాపాడుకోలేను. అటువంటి దుర్జనుల వద్ద అటువంటి విద్యలు ఉండకూడదు. కానీ, మీరు ఉత్తములు కనుక, అన్ని విద్యలూ ఉండవచ్చు. మీకిప్పుడే నా విద్యలను ధారపోస్తున్నాను. దయచేసి తీసుకోండి. మీ గురుపుత్రుణ్ని కూడా విడుదల చేస్తున్నాను" అని అతని హృదయం కరిగేలా మాట్లాడింది."నీ విద్యలు మాకు అవసరం లేదు. మా గురుపుత్రుణ్ని విడుదల చేయి. అతను నీమీద మనసుపడ్డాడు కనుక, అతణ్ని వివాహమాడు" అన్నాడు రత్నపాదుడు.

"అయ్యా! సర్వజ్ఞులైన తమరే ఇలా సెలవివ్వడం ఆశ్చర్యంగా ఉంది. అధమునికి ఆలిగా ఉండటం కంటే, ఉత్తమునికి దాసిగా ఉండటం మేలని పెద్దలు చెబుతారు. అదీకాకుండా నన్ను విద్యలలో ఓడించిన వాడినే పెళ్లాడతానని ప్రతిజ్ఞ చేశాను. వ్రతభంగానికి ఒప్పుకోలేను" అని సమాధానం ఇచ్చింది కాంతిసేన.ఆమె మాటలను రత్నపాదుడు ఖండించాడు. దాంతో వారిమధ్య వాదం పెరిగింది. అది ఎంతకూ తెగలేదు. చివరికి జలంధరుడు వచ్చి, వారికి రాజీ కుదిర్చాడు.

గురువు ఆజ్ఞ మేరకు రత్నపాదుడు, కాంతిసేనను వివాహం చేసుకున్నాడు. కామందకుడు ప్రధాని అయ్యాడు. భద్ర, శరభులు, శంతనుడు పరిహాస సఖులుగా నియమితులయ్యారు. వీరసేనుణ్ని సామంతునిగా చేసుకుని, రత్నపాదుడు చాలాకాలం హాయిగా రాజ్యం చేశాడు.

# నానమ్మ పురాణం-1



ఎ'నానమ్మ గురించి రాయడం మొదలుపెడితే.. ఓ పెద్ద గ్రంథమే అవుతుంది. నానమ్మకు కొన్ని పనుల విషయంలో పేటెంట్ ఉండేది. వాటిని మటుకు చాలా అందంగా, పరిపూర్ణంగా చేసేది. మిగతావాటి సంగతి నాకు తెలియదు.ఇంట్లో బావినిండా నీళ్లు, చేద బొక్కెన ఉన్నా.. ఎందుకోగానీ నీళ్లు చేది చిన్నచిన్న బిందెలు, చెంబుల్లో నింపి మూతలు పెట్టి ఉంచడం ఆమెకిష్టం. తెల్లవారి ఉదయాన్నే వాడని నీళ్లను పారపోసి మళ్లీ చేది నింపేది. నాకూ, అక్కకూ పొద్దున్నే మొహాలు కడుక్కోవడానికి చెంబుల్లో నీళ్లు చేది ఉంచేది. ఇక చలికాలం అయితే నీళ్లు మరీ చల్లగా ఉంటాయని.. కట్టెల పొయ్యి మీది కొప్పెరలో కాగుతున్న నీళ్లకు కొన్ని చన్నీళ్లు కలిపి గోరువెచ్చగా ఇచ్చేది. మేము తెచ్చుకుంటామని ఎంత చెప్పినా వినకపోయేది. మధ్యమధ్య ఆ పొయ్యిలో కట్టెలు జరిపి నిప్పులు తోడి చల్లార్చి, మళ్లీ కట్టెలు సర్ది మంట ఆరిపోకుండా చూసేది. ఆ బొగ్గులను పాలు కాచడానికి, పప్పు వండటానికి కుంపటి కోసం వాడేవారు. ఇంకా చిన్నప్పుడైతే చల్లారిన తరువాత పొయ్యిలో మెత్తటి బూడిద ఎత్తి, వస్త్రకాయిదం పట్టి మాకు పళ్లు తోముకోవడానికి ఇచ్చేది. అది ఎందుకో భలే రుచిగా ఉండేది. కట్టెల పొయ్యిలో ముందటి భాగంలో ఎక్కువ మంట తగలని చోట నిప్పులు బయటికి తోడి, వాటిమీద చిక్కుడు కాయలు కాల్చి, గింజలు ఒలిచి మాకు తినడానికి ఇచ్చేది.

నానమ్మ వారానికి ఒకసారి చల్ల చేసేది. రోజూ తీసి పెట్టిన మీగడంతా ఓ కుండలో వేసి, తాటికమ్మలతో చేసిన చుట్టకుదురుపై కుండను ఉంచేది. దాని మూతిని ఓ వదులు తాడుతో గుంజకు కట్టేది. కర్రతో చేసిన కవ్వపు చివరను కుండలో మీగడకు ఆనేట్టు ఉంచి.. పై చివరను మరో వదులు తాడుతో అదే గుంజకు కట్టేది. ఇక మధ్యలో రెండుమూడు చుట్లుగా కవ్వానికి తాడుచుట్టి.. రెండు చివర్లనూ ఒకసారి అటూ, ఒకసారి ఇటూ లాగుతూ చల్ల చిలికేది. వెన్న పడేదాకా అలా నిలబడి ఉండటమే కాదు, శ్రావ్యమైన గొంతుతో పాటలు కూడా పాడేది. 'చల్లజెయ్యి గొల్లభామ, నడుము తిప్పు నంగనాచి' పాట ఆమె దగ్గరే నేర్చుకుని.. మళ్లీ తన మీదే పాడేవాళ్లం. ఆమె అత్తగారి ఊరు గొల్లపెల్లి గనుక చిన్న నానమ్మను మేమే కాదు.. అందరూ 'గొల్లమ్మ' అనే పిలిచేవారు. "ఆఉయ్! నన్నే అంటున్నారే భడవలు!" అని మందలించేది.

చల్ల కవ్వం చేసే లయబద్ధమైన చప్పుడు, దాంట్లోంచి వెన్న రావడం, ఆ తరువాత దాన్ని వెచ్చబెట్టి నెయ్యి చేయడం.. ఇదంతా చూడటం మాకు ఇష్టంగా ఉండేది. సెలవురోజు గనుక అయితే.. ఆ పరిసరాల్లోనే తచ్చాడేవాళ్లం. అంతా అయ్యాక నానమ్మ మాకు పారిజాత ఆకులు తెంపి, వాటిల్లో వెన్న పెట్టేది. పైన పంచదార వేసేది. మేము లొట్టలేసుకుంటూ నాలుకతో అద్దుకుంటూ తినేవాళ్లం. పారిజాతం ఆకులు గరుగ్గా నాలుకకు గుచ్చుకునేవి. బాదం ఆకులుండగా పారిజాతం ఆకుల్లో ఎందుకు పెట్టేదో మాకు అర్థమయ్యేది కాదు. ఓ సారి అమ్మనడిగాను. మరి డౌట్స్ తీర్చుకోవాలిగా! "అమ్మా! నానమ్మ ఎందుకు గా బరుసు బరుసు చిన్న ఆకులల్ల వెన్న పెడ్తది?!" అని. అమ్మ నవ్వి "వెన్న ఆరోగ్యమే గానీ, ఆకలి గాకుండ కడుపుల మందం జేస్తదని గావొచ్చు. పెద్ద ఆకులల్ల పెడితె.. మీరు అట్లనే ఎక్కువ తింటరు గద! కృష్ణుడు జూడు.. వెన్న తినే ఉంటడు" అని చెప్పింది. అప్పటికి బుర్ర ఊపేశాను. ఈ మధ్య ఒకాయన బటర్ కాఫీ తాగితే బోలెడు శక్తి వస్తుందనీ, రోజంతా ఆకలేయదనీ చెపితే.. ఈ సంగతి కృష్ణుడికి అప్పుడే తెలుసన్నమాట అనుకున్నాను.

ఇక వెన్న తీశాక మిగిలిన ఆ పుల్లటి చల్లకోసం "గింతంత సల్ల పొయ్యిండ్రి!" అంటూ కొంతమంది రెగ్యులర్‌గా వచ్చేవారు. వాళ్లు సత్తుగిన్నెలో, మట్టి గురుగులో తెచ్చుకునేవారు. ఎవరైనా ఉత్త చేతుల్తో వచ్చినా "ఏంది!? చేతులూపుకొంట ఒచ్చినవ్? ఎండ్ల పొయ్యాలె?" అంటూ, తన దగ్గర స్టాక్‌లో ఉన్న మట్టి గురుగుల్లో పోసి ఇచ్చేది నానమ్మ.

అయితే ఎందుకో గానీ, నానమ్మకు కొందరు వ్యక్తులంటే అస్సలు పడేది కాదు. వారిలో వీరన్న ఒకడు. ఆర్థికంగా బాగా చితికిపోయిన వ్యాపార కుటుంబం వాళ్లది. బహు సంతానం. వాళ్లమ్మ పేరు యశోదనే గానీ.. పాలు, పెరుగు కొనుక్కునే స్తోమత లేదు. నానమ్మ చల్లజేసే టైంకి కరెక్టుగా ఓ చెంబుతో వీరన్న వచ్చేవాడు. ఏమీ మాట్లాడకుండా అలా మనసాల మధ్య గచ్చులో నిలబడేవాడు. చల్ల చేయడం పూర్తయి నానమ్మ అటు ఇటు తిరుగుతూ.. ఎటుపోతే అటు వెనకే తిరిగేవాడు. నానమ్మ చూసినా చూడనట్టు నటించేది. ఎప్పటికో గానీ.. "యేముడుది? ఏం గావాలె?!" అనడిగేది. ఆ మాటకే అతని మొహం గుమ్మడి పువ్వులా విచ్చుకుని..

"సల్ల.. సల్ల పొయ్యిమన్నది మా అమ్మ!" అనేవాడు.

"సడె చక్కదనం! బర్రెకు గింతంత తవుడు తెచ్చి పెట్టేది లేదుగాని, చల్ల పొయ్యాల్నా? మీ నాయిన గిర్నీలనే పని జేస్తుండె.. తవుడు తెస్తేంది పిలగా?!" అని అతని స్థాయికి మించిన సవాల్ విసిరేది నానమ్మ. కార్యసాధకుల గొప్ప లక్షణం సంయమనం. అది బోలెడంత ఉండేది వీరన్నకు. చిరునవ్వుతో అలాగే నిలబడేవాడు. ఈలోగా నాన్న చూసి.. "పాపం! గింత చల్లనట పొయ్యరాదే ఆ పిల్లగానికి!" అనేవాడు. దానికి నానమ్మ వెంటనే.. "ఆ! పోస్త తియ్! నా చేయి తీరలేదు. తొందరేంది!" అనేది. నాన్న అటు వెళ్లగానే వీరన్నను చూసి.. "నా ఎదురుంగ ఎందుకు నిలబడుడు?! కాస్త పక్కకు నిలబడు!" అనేది చిరాకుగా. వీరన్న చిరు నవ్వును మాత్రం వదలక పోయేవాడు. మొత్తానికి నానమ్మ చల్ల పోసిన తర్వాత తీసుకుని మరీ వెళ్లగలిగేవాడు. ఆ తర్వాత రోజుల్లో బతుకమ్మ పండుగలప్పుడు వాళ్ల చెల్లెలు తంగేడు పువ్వు కోసం మా ఇంటికి వచ్చేది. కానీ, ఆమెకు ఇలాంటి అనుభవం ఎదురయ్యేది కాదు. మేముగానీ నాన్నగానీ వెంటనే ఓ సంచిలో తంగేడు పువ్వులు ఇచ్చి పంపించే వాళ్లం. ఎందుకో మరి నానమ్మ వీరన్నకు మాత్రమే అలాంటి ట్రీట్‌మెంట్ ఇచ్చేది.

# ఇనాంల పిచ్చి ఉన్న రాజు చేసిన పని తెలిస్తే నవ్వకుండా ఉండలేరు!



ఎన్కట ఒక రాజు ఉండేటోడు. ఆయినెకు అయిందానికి, కాందానికి ఇరాం లేకుంట ఇనాంలిచ్చుడు పిస ఉంటుండె. మోక దొరికితె సాలు సబలున్న చప్రాసికెల్లి జాగిద్దారు దాంక.. ఎవ్వలు ఊకుండెటోల్లు గాదు. దొరికిన కాడికి బరుకుదురు. పాపం.. ఆపెతందుకు మంత్రి మాలెస్క కోశిష్ జేత్తుండె.. ఒక్కోపారి యాట్టకస్తుండె. ఒకసారి రాజు కొంతమందితోని అట్లట్ల తిరిగద్దమని అడివిలకు వోయిండు. తిరుగుతుండంగ ఒక శెట్టుమీన ఆయినెకు ఒక కొత్త పచ్చి గనవడ్డది. ఎంటనే సిపాయిలకు జెప్పి.. దాన్ని వట్టిచ్చి తెప్పిచ్చుకున్నడు. అది కొత్తగ గనవడవట్టె.. దాని పేరు కోసం అందర్ని ఇచారం జేసిండు. ఎవ్వలు జెప్పలేదు.ఆయినె కత ఎర్కనేగదా! ఆండ్లకెల్లి ఒకడచ్చి.. "రాజా! కొత్తది గద.. దాని పేరు దాన్నే అడుగుతె మంచిగుంటది" అంట వంగివంగి దండాలు వెట్టిండు. "మస్తు జెప్పినవ్!" అంట చెయ్యికున్న బంగారు కంకణం దీసి.. ఆనికి ఇనామిచ్చిండు రాజు. అటెన్క.. "నీ పేరేంటిదంట?" అంట పచ్చిని అడిగిండు. అది సప్పుడు జెయ్యలె. అంతట్లకే ఇంకో ఇకమతులోడు.. "రాజా! దీనికి చెవులు ఉండయి గద.. గందుకే అది మాట్లాడ్తలేదు. లేకుంటే సర్కార్ విలుత్తె గమ్మునుంటదా?" అంట ఇకిలించుకుంట జెప్పిండు. 'శభాష్!" అంట మెచ్చుకుని.. ఆనికి ఇంకో చెయ్యికున్న కంకణం ఇచ్చిండు రాజు. గిట్ల పచ్చి మీదికెల్లి ఆడున్నోల్లంత నపరో ముచ్చట జెప్పి.. దొరికిన కాడికి బరుక వట్టింద్రు. ఇగ ఇట్నే ఇడిసివెడ్తె.. పెయ్యిమీద బట్టగూడ మిగులదని మంత్రి ఆలోచన జేసిండు. ఆ పచ్చిని ఇడిసి పెట్టుమని సిపాయికి ఇశార జేశిండు. సిపాయి ఇడిసెటాల్లకు.. అది తుర్రుమంట ఎగిరిపేయింది. "అయ్యో!" అంట రాజు బాద వడ్తుంటే, మంత్రి సముదాయించుకుంట.. "రాజా! అది మాట్లాడ్తలేదు. దానికి పేరు లేదు. మీదికెల్లి హుజూరైన మీ మాటనే ఇంటలేదు. ఇసొంటి పాగల్ పచ్చి మనకెందుకు? పోవుడే నయ్యం" అన్నడు. "శభాష్! మంత్రి.. మంచిగ చెప్పినవు. అది మనకెందుకు?" అంట మంత్రి ఈపుల గొట్టి.. అన్ని వోంగ మిగిలిన బంగారి మొల్తాడును మంత్రికి ఇనాం ఇచ్చిండు. మంత్రికి ఏం జెయ్యాల్నో సమజ్‌గాక.. మొల్తాడును తీస్కోని దండం బెట్టిండు.

# తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు!

**బ్రెయిన్ ట్యూమర్...**

తలనొప్పే కదా అనుకుంటే దాని వెనుక ప్రమాదం ఉండొచ్చు. మందులు వాడినా తలనొప్పి తగ్గదు. కాని పెరుగుతూ ఉంటుంది. రెండు వారాల వరకు అలాగే ఉందంటే మెదడులో ఏ కణితో ఉందేమో అని అనుమానించాలంటున్నారు వైద్యులు. మెదడులో ఏర్పడిన కణితివల్ల ఇంట్రా క్రేనియల్ ప్రెషర్ పెరిగి, ఆయా నరాలపై ప్రభావం పడుతుంది. అందుకే తలనొప్పితో పాటు వాంతులు, చూపు మసకబారడం, ఫిట్స్ లాంటివి వస్తాయి. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు.

మెదడులో ఏర్పడే కణితులు క్యాన్సర్ వల్లనే కాదు.., క్యాన్సర్ కాని కణుతులు కూడా ఏర్పడవచ్చు. వీటిని బినైన్ ట్యూమర్లు అంటారు. మెనింజోమాస్, ష్వానోమాస్, పిట్యుటరీ ట్యూమర్లు సాధారణంగా బినైన్ కణితులే ఉంటాయి. గ్లియోమాస్, మెడ్యులో బ్లాస్టోమాస్, లింఫోమాస్ లాంటివి క్యాన్సర్ కణుతులు. ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని బట్టి క్యాన్సర్ల పేర్లు ఉంటాయి. న్యూరోఎపిథీలియల్ కణజాలాల నుంచి పుట్టేవి సాధారణంగా గ్లయల్ ట్యూమర్లు అయి ఉంటాయి. వీటిలో ఆస్టియోసైటోమాస్, ఆలిగోడెండ్రో గ్లయోమాస్, ఎపెన్డైమోమాస్ ప్రధానమైనవి. ష్వానోమాస్, న్యూరోఫైబ్రోమాస్ కణుతులు క్రేనియల్ లేదా స్పైనల్ నరాల నుంచి పుడుతాయి. మెదడు పొరలనుంచి పుట్టేవి మెనింజోమాస్. పిట్యుటరీ గ్రంథిలో రెండు రకాల కణుతులు ఏర్పడుతాయి. కొన్ని గ్రంథి పనితీరును దెబ్బతీస్తాయి. కొన్ని నాన్ ఫంక్షనల్ భాగాల్లో ఏర్పడుతాయి. ఫంక్షనల్ ట్యూమర్లు – ప్రొలాక్టినోమాస్, గ్రోత్ హార్మోన్ సెక్రిటింగ్ ట్యూమర్లు. కాగా నాన్ ఫంక్షనల్ ట్యూమర్లను అడినోమాస్ అంటారు. ఇవి గాకుండా లింఫోమాస్, జెర్మ్ సెల్ ట్యూమర్లు, మెటాస్టాటిక్ ట్యూమర్లు కూడా మెదడులో ఏర్పడుతుంటాయి.



**లక్షణాలు...**

మెదడు పై భాగం (సుప్రా టెంటోరియల్ విభాగం – సెరిబ్రమ్)లో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితి ఏర్పడినప్పుడు జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది. ప్రవర్తనలో మార్పులు, మూత్ర విసర్జనలో సమస్యలు, కాళ్లూచేతులు బలహీనం అవుతాయి. మాటపై కూడా ప్రభావం పడుతుంది.

పెరిటల్ లోబ్‌లో కణితి ఉంటే స్పర్శ దెబ్బతింటుంది. చేతితో ఏదైనా పట్టుకున్నా స్పర్శ తెలియదు. టెంపోరల్ లోబ్‌లో కణితి ఉంటే వినికిడి, వాసనలకు సంబంధించిన సమస్యలు వస్తాయి. ఏ శబ్దమూ లేకపోయినా ఏదో వినిపిస్తుంది. ఏమీ లేకపోయినా వాసన వస్తుంది.

ఆక్సిపీటల్ లోబ్‌లో కణితి ఉంటే ద ృష్టి క్షేత్రంలో లోపాలు వస్తాయి. ఎదురుగా ఉన్నది మొత్తం కనిపించదు.

మెదడు కింది భాగంలో (ఇంట్రా టెంటోరియల్ విభాగం – బ్రెయిన్ స్టెమ్, సెరిబెల్లమ్, క్రేనియల్ నరాలు) కణితి ఏర్పడినప్పుడు నడకలో సమస్య అంటే సరిగ్గా నడవలేరు. తూలుతూ ఉంటారు. మింగడం, మాటలో సమస్య ఉంటుంది. కంట్రోల్ లేకుండా కళ్లు పైకీ కిందకీ, పక్కలకీ కదిలిస్తుంటారు. (నిస్టేగ్మస్).

**చికిత్స...**

ముందుగా మెదడుకు సిటి స్కాన్ చేస్తారు. ఆ తరువాత కణితి ఏ గ్రేడ్‌లో ఉందో తెలుసుకోవడానికి కాంట్రాస్ట్‌తో ఎంఆర్ఐ చేస్తారు. ఒకవేళ అది మెటాస్టాసిస్ అని బయటపడితే ఏ అవయవం దగ్గర కణితి మొదలైందో తెలుసుకోవడానికి పెట్–సిటి చేస్తారు. సాధారణంగా 3 సెంటీమీటర్ల సైజు కన్నా చిన్నగా ఉండే ట్యూమర్లకు, ష్వానోమాస్‌కి సర్జరీ అవసరం ఉండదు. రేడియోథెరపీతో చికిత్స చేస్తారు. సర్జరీని జనరల్ అనెస్తీషియాలో చేయొచ్చు. లేదా అవేక్ సర్జరీ కూడా చేయొచ్చు. దీన్ని అవేక్ క్రేనియాటమీ అంటారు. కదలికలను కంట్రోల్ చేసే మోటార్ భాగంలో అంటే ఫ్రంటల్ లోబ్‌లో కణితులు ఏర్పడినప్పుడు జనరల్ అనెస్తీషియా ఇవ్వడం కన్నా అవేక్ క్రేనియాటమీ మంచి ఫలితాన్ని ఇస్తుంది. కణితిలో కొంచెం భాగం తీసేసి పేషెంట్ మెలకువతో ఉంటాడు కాబట్టి కాళ్లూ చేతుల కదలిక ఎలా ఉందో చెక్ చేయడం దీనివల్ల సాధ్యమవుతుంది.

కొన్నిసార్లు కణితిని తీయడానికి ముట్టుకోగానే కదలిక ప్రభావితం కావొచ్చు. ఇలాంటప్పుడు దాన్ని శస్త్రచికిత్సతో తీయకుండా, కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. కదలికలు దెబ్బతినకుండా సర్జరీ చేయడం ఈ విధానంలో సాధ్యపడుతుంది.

**స్టీరియోటాక్టిక్ బయాప్సీ...**

పుర్రె తెరువకుండా దాదాపు 2 మి.మీ. రంధ్రం చేసి, దాని గుండా చిన్న





సూదిని పంపి చేసే బయాప్సీ ఇది. ఈ విధానంలో మొదట తలకు ఒక ఫ్రేమ్ ఫిక్స్ చేస్తారు. లోకల్ అనెస్తీషియా ఇస్తారు. తరువాత సిటి/ఎంఆర్ఐ చేస్తారు. అప్పుడు కొన్ని కొలతల ఆధారంగా సూదిని ఎక్కడి నుంచి, ఎంత పొడవు వరకు లోపలికి పంపాలనేది నిర్ణయిస్తారు. ఆ సూదితో బయాప్సీ తీస్తారు.

స్టీరియాటాక్టిక్ బయాప్సీ సాధారణంగా వ ృద్ధులు, జనరల్ అనెస్తీషియా ఇవ్వలేని వాళ్లకు, ఎక్కువ చోట్ల కణితులున్నవాళ్లకు, కణితి మెదడులో లోతుగా, లోపలి కణజాలాల్లో ఏర్పడినప్పుడు, మోటార్ కార్టెక్స్, థాలమస్, బ్రెయిన్ స్టెమ్ లాంటి కీలకమైన భాగాల్లో కణితులు ఏర్పడినప్పుడు ఈ రకమైన బయాప్సీ చేస్తారు. సాధారణంగా మెదడులో లోతుగా ఉన్న కణజాలాల్లో ఏర్పడే కణితులు క్యాన్సర్‌వే అయివుంటాయి. వీటికి కీమో లేదా రేడియేషన్ ఇస్తారు. ఎక్కువ చోట్ల కణితులుండడానికి కారణం టిబి అవ్వొచ్చు.

**కారణాలు...**

డిఎన్ఎలో ఉత్పరివర్తనాలు (మార్పులు) సంభవించడం ట్యూమర్ సప్రెసార్ జీన్స్ (పి53) ఇన్‌హిబిషన్ వల్ల అసాధారణ పెరుగుదల కనిపిస్తుంది.

**వంశపారంపర్య కారణాలు** – న్యూరోఫైబ్రోమాస్, వాన్ హిప్పెల్ లిండో (విహెచ్ఎల్) సిండ్రోమ్ లాంటివి తీవ్రమైన గాయాలు (ట్రామా)

**ఆధునిక సర్జరీలు**

**మైక్రోస్కోపిక్ సర్జరీ** – మెదడు లోపలి భాగాలను మాగ్నిఫై చేసి చూపిస్తుంది కాబట్టి నార్మల్‌గా ఉన్న మెదడు కణజాలానికి, ట్యూమర్ కణజాలానికి మధ్య తేడా స్పష్టంగా తెలుస్తుంది.

**ఎండోస్కోపిక్ సర్జరీలు** – పిట్యుటరీ కణితులకు ముక్కులో నుంచి వెళ్లి కణితి తీస్తారు.

**అల్ట్రాసోనిక్ యాస్పిరేటర్**

**ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ** – సర్జరీ తరువాత ఆపరేషన్ బెడ్ మీదనే ఎంఆర్ఐ చేసి ఇంకా ఎంత ట్యూమర్ తీయాలి అనేది చూసుకోవచ్చు. రికరెన్సీ తగ్గించొచ్చు.

**న్యూరో నావిగేషన్** – తలపై ప్రోబ్ పెట్టగానే ట్యూమర్ ఏ భాగంలో ఉందో చూపిస్తుంది. కాబట్టి ట్యూమర్ ఉన్న భాగంలోనే కట్ చేసి ఆపరేషన్ చేయొచ్చు. మొత్తం ఓపెన్ చేయాల్సిన అవసరం ఉండదు.

**సర్జరీ తరువాత...**

బయాప్సీలో కణితి బినైన్ దా, క్యాన్సర్‌దా అనేది తెలిసిపోతుంది. బినైన్ ట్యూమర్ అయితే 6 నెలలకు ఒకసారి ఫాలోఅప్‌కు రమ్మంటారు. క్యాన్సర్ కణితి అయితే రేడియేషన్, కీమోథెరపీ కోసం క్యాన్సర్ స్పెషలిస్టు దగ్గరికి పంపిస్తారు.

# మానసిక సమస్యల్లో మన దేశమే టాప్!...



శరీరానికి ఏ చిన్న దెబ్బ తగిలినా డాక్టర్ దగ్గరికి పరుగులు తీస్తాం. అదే.. మనసుకు గాయమైతే ఏడుస్తూ కూచుంటాం. అందుకే మనదేశంలో మానసిక సమస్యలు, డిప్రెషన్లు, ఆత్మహత్యలు, సైకోపతిక్ సమస్యలు ఎక్కువౌతున్నాయి. ప్రపంచంలోనే చైనాతో పాటుగా ఈ అంశంలో మనమే ముందున్నామని, ఇప్పటికైనా మేల్కోవాలని సూచిస్తున్నాయి ఇటీవలి అధ్యయనాలు. ప్రపంచవ్యాప్తంగా మానసిక సమస్యలున్నవాళ్లు చికిత్స తీసుకోకుండా ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఇండియా, చైనా దేశాల్లోనే ఉన్నారని ఇటీవలి అధ్యయనంలో తేలింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్‌కి చెందిన ప్రొఫెసర్ విక్రమ్ పటేల్ బ ృందం నిర్వహించిన అధ్యయనంలో ఆలోచించాల్సిన అంశం వెలుగుచూసింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రముఖ అంతర్జాతీయ పత్రిక లాన్సెట్ ప్రచురించింది. ఇండియా, చైనా దేశాల్లో కలిపి 2.5 బిలియన్లకు పైగా జనాభా ఉంది. అంటే ప్రపంచ జనాభాలో ఇది 38 శాతం. మానసిక, న్యూరలాజికల్ సమస్యలతో ఉన్నవాళ్లలో మూడొంతుల మంది ఈ రెండు దేశాల్లోనే ఉన్నారు. అంటే అభివ ృద్ధి చెందిన దేశాల్లో కన్నా ఈ సంఖ్య ఎక్కువ. వీళ్లు చికిత్స తీసుకోకుండా ఇలాగే ఉంటే 2025 నాటికి 39.6 మిలియన్ల సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని చైనీయులు, 38.1 మిలియన్ సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితాన్ని భారతీయులు కోల్పోతారని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. మానసిక వైద్యం కోసం తగినంత బడ్జెట్ లేకపోవడం, మానసిక వైద్య నిపుణులు చాలా తక్కువ సంఖ్యలో ఉండడం, గ్రామాల్లో మానసిక సేవలు లభించకపోవడం లాంటి కారణాలు ఒక ఎత్తయితే, మానసిక వైద్యం పట్ల ఉన్న అనేక రకాల అపోహలు ఈ పరిస్థితికి మరో కారణం. చైనాలో సైకోటిక్ వ్యాధులతో బాధపడుతున్నవాళ్లలో 40 శాతం మందికి చికిత్స అందడం లేదు. కాగా, మనదేశంలో ప్రతి 10 మందిలో ఒకరికి మాత్రమే సరైన మానసిక వైద్యం అందుతోంది. శరీరానికి వైద్యం ఎంత అవసరమో, మానసికమైన సమస్యలకు కూడా వైద్యసహాయం అంతే ముఖ్యమని ఇప్పటికైనా అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## రక్తాన్ని పెంచే ఇనుము సులభంగా
# శరీరానికి చేరాలంటే...



ఆడపిల్లల్లో రక్తహీనత అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎదిగే వయసులో సరైన పోషకాలు అందకపోతే తరువాత రకరకాల సమస్యలు వస్తాయి.

ఆడపిల్లలకు రక్తవ ృద్ధిని పెంచే ఇనుము ఉండే ఆహారం ఎక్కువగా ఇవ్వాలి. అయితే చాలా సందర్భాల్లో ఇనుము ఎక్కువగా లభించే బీట్‌రూట్లు, చిక్కుళ్లను తరచూ తీసుకున్నా రక్తవ ృద్ధి కనిపించదు. ఇందుకు కారణం చిన్న పొరపాట్లే. అందుకే...

– సాధారణంగా చికుక్కళ్ల వంటి కూరగాయల కన్నా చేపలు, ఇతర మాంసాహారం ద్వారా లభించే ఇనుమును మన శరీరం చాలా త్వరగా, ఎక్కువగా గ్రహిస్తుంది. కాబట్టి కూరగాయలతో పాటు కొద్ది మాంసాహారాన్ని కూడా తీసుకుంటే ఇనుము శోషణ బాగుంటుంది.

– కూరగాయల నుంచి శరీరానికి ఇనుము సులభంగా చేరాలంటే వీటితో పాటు విటమిన్–సి లభించే నారింజ, బత్తాయి, టొమాటో వంటి సిట్రస్ పండ్లు కూడా తీసుకోవాలి. సిట్రస్ ఫలాలు ఇనుము శోషణను వేగవంతం చేస్తాయి. భోజనం కాగానే ఈ పండు తీసుకుంటే బావుంటుంది.

– గోధుమ అన్నం, వరి, జొన్నలు, సజ్జలు, చింతపండు వంటి వాటిలో ఉండే టానిన్లు ఆకుకూరల నుంచి లభించే ఇనుము శరీరానికి చేరకుండా అడ్డుకుంటాయి. కాబట్టి ఆకుకూరలను పైవాటితో కలిపి తీసుకోకూడదు.

– అల్పాహారం లేదా భోజనం చేయగానే టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. కాని ఇవి ఇనుమును శరీరం గ్రహించకుండా ఆటంకపరుస్తాయి. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం మంచిది.



# ఇవి తింటేే.. ఆరోగ్యం మీ వెంటే..!

పండ్లు, కాయగూరలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు ప్రక ృతి మనకు అందించిన ఆరోగ్యవరాలు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం అంటే ఆరోగ్యాన్ని పెంచుకుంటున్నట్టే. అన్నంతో పాటుగా ప్రక ృతిసిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర త ృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావలసినన్ని పోషకాలు సంపూర్ణంగా లభిసాయి. ఇదే ఉత్తమమైన, ఆరోగ్యకరమైన జీవనవిధానమని ప్రక ృతి వైద్యం చెబుతుంది. కొన్ని రకాల ఆహారపదార్థాలు మిగిలిన వాటితో పోలిస్తే చాలా తేలిగ్గా మనకు కావాల్సిన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అలాంటి వాటిలో కొన్ని...

ఉసిరికాయలు : వీటిని ఆహారంలో తీసుకుంటే చెడుకొవ్వును, రక్తంలోని చక్కెరను, ట్రైగ్లిజరైడ్స్‌ను తగ్గిస్తాయి. అంతేగాక వీటిలో సి–విటమిన్ పుష్కలంగా ఉంటుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.

ఎలా తినాలి? : ప్రతిరోజూ ఒక టేబుల్‌స్పూన్ ఉసిరి రసాన్ని తేనెతో కలిపి సలాడ్ చేసుకుని తినవచ్చు. లేదా ఉసిరిరసాన్ని నీళ్లలో కలుపుకొని ఉదయంపూట తాగవచ్చు.

చిక్కుళ్లు : బీన్స్‌లోని ప్రొటీన్లు, పీచు బరువును నియంతిచుకోవడానికి తోడ్పడతాయి. గుండెజబ్బు, క్యాన్సర్ లాంటి వ్యాధులను నివారిస్తాయి. వీటిలో యాటిఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి.

ఎలా తినాలి? : ఉడకబెట్టిన బీన్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. లేదా సూప్‌లు, సలాడ్‌లలో కలిపి కూడా తినవచ్చు.

బీట్‌రూట్ : బీట్‌రూట్‌లలో ఫోలేట్, మాంగనీస్, పొటాషియం తగిన మోతాదులో ఉంటాయి. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల రక్తవ ృద్ధి కూడా ఉంటుంది.

ఎలా తినాలి? : పచ్చి బీట్‌రూట్ తురుమును సలాడ్‌లలో కలిపి, లేదా కొత్తిమీరతో తినవచ్చు.

బ్లూబెర్రీస్ : బ్లూబెర్రీలలోని పీచు, యాంటి ఆక్సిడెంట్లు వాపు, నొప్పులను తగ్గిస్తాయి. ఇది గుండెజబ్బులను నివారించడమే కాకుండా పెద్దపేగు క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది కూడా.

ఎలా తినాలి? : ఓట్స్, మొలకలు, పెరుగన్నంతో కలిపి తినవచ్చు. లేదా బేకింగ్ కోసం వాడవచ్చు.

పెరుగు : దీనిలోని మంచి బాక్టీరియా జీర్ణక్రియకు ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనిలో ప్రొటీన్లు, కాల్షియం చాలా ఎక్కువ.

ఎలా తినాలి? : అన్నంలో కలుపుకొని తినడమే కాకుండా పండ్లముక్కలు వేసుకుని కూడా తినవచ్చు. కొత్తిమీర చల్లుకుని తిన్నా బావుంటుంది. తాజా పెరుగును అలాగే తినేయవచ్చు.

కోడిగుడ్లు : కోడిగుడ్లలో ప్రొటీన్లు, ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, మినరల్స్ సమ ృద్ధిగా ఉంటాయి.

ఎలా తినాలి? : బాగా ఉడకబెట్టి, మెత్తగా చేసి, అందులో కొద్దిగా ఉప్పు చల్లి, ఆలివ్ నూనెతో కలిపి తింటే మంచిది.

మెంతులు : ఇవి రక్తంలో గ్లూకోజ్ నిల్వలను తగ్గిస్తాయి. వీటిలో ఉండే పీచుపదార్థాలు చెడు కొవ్వు, ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా నివారిస్తుంది.

ఎలా తినాలి? : ఒక టేబుల్ స్పూన్ మెంతిపిండిని చపాతీపిండిలో కలుపుకోవచ్చు. లేదా తగినంత పిండిని ఇతర కూరల్లో వేసుకోవచ్చు.

వెల్లుల్లి : ఒక టేబుల్ స్పూన్ పచ్చి వెల్లుల్లిని రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చెడుకొవ్వును, అధిక రక్తపోటును తగ్గించుకోవచ్చు.

ఎలా తినాలి? : వీటిని అతి చిన్న ముక్కలుగా తరిగి సలాడ్‌లలోను, సూప్‌లలోను, సాస్‌లోను కలుపుకోవచ్చు.

అల్లం : రక్తప్రసరణకు తోడ్పడే అల్లం కీళ్లవాతం, గుండెజబ్బులు, తలనొప్పులు, తిమ్మిరిని కూడా తగ్గిస్తుంది.

ఎలా తినాలి ?: సూప్‌లలో, సాస్‌లలో కలుపుకొని తినొచ్చు. టీలో వేసుకోవచ్చు. ప్రతిరోజూ ఒక టేబుల్ స్పూన్ అల్లం తప్పనిసరిగా తినాలి.

తేనె : మన జీర్ణకోశంలో ఉండే మంచి బాక్టీరియాను పెంచుతుంది తేనె. అంతేకాదు, శ్వాసకోశ సంబంధమైన ఇబ్బందులను తగ్గించడానికి కూడా పనికొస్తుంది.

ఎలా తినాలి? : పెరుగుతోనో, టీలోనో లేదా బ్రెడ్‌పైన రాసుకుని గాని తినవచ్చు.

పుట్టగొడుగులు : వీటిలో కేలరీలు చాలా తక్కువ. శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్లు ప్రత్యేకించి విటమి బి, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.

ఎలా తినాలి? : ఆలివ్ నూనెలో వేయించుకుని, ఇంట్లో చేసుకున్న పిజ్జా, పాస్తాల మీద చిన్న చిన్న ముక్కలుగా చల్లుకుని తినవచ్చు.

ఓట్స్ : వీటిలో పీచు బాగా ఉంటుంది. గుండెకు ఆరోగ్యాన్నిచ్చే త ృణధాన్యాలలో ఇది ఒకటి. ఎల్‌డీఎల్ కొవ్వును కరిగిస్తుంది.

ఎలా తినాలి? : పాలలో కలిపి, తేనెలో కలిపి, ఇతర ధాన్యపు మొలకలతో కలిపి రకరకాల పదార్థాలు చేసుకుని తినవచ్చు.

గుమ్మడి గింజలు : వీటిలో ప్రొటీన్లు, పీచు, మంచి కొవ్వు, స్టెరాల్స్ ఉన్నాయి. ఇవి ఎల్‌డిఎల్ కొవ్వును కరిగిస్తాయి.

ఎలా తినాలి? : సలాడ్‌లతో కలిపి లేదా వేడిగా మిగిలిన ధాన్యాలతో కలిపి తినవచ్చు.

# జాతకంలో శుక్రుడు బలహీనంగా ఉన్నాడా.. ఆర్థిక ఇబ్బందులా.. ఈ పరిహారాలు చేసి చూడండి



ఎవరి జాతకంలో శుక్రుడు బలహీనంగా ఉంటే.. ఆ వ్యక్తి ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటారు. జీవితంలో అన్ని రకాల సమస్యలను ఎదుర్కొంటారు. కనుక మీ జాతకంలో శుక్రుడు కష్టాలకు కారణం అవుతున్నట్లయితే ఈ సులభమైన పరిహారాలు చేసి చూడండి.. ఎవరి జాతకంలోనైనా శుక్రుడు బలహీనంగా ఉన్నట్లయితే శుక్రవారం రోజున వీలైనంత వరకు శుభ్రమైన తెలుపు రంగు దుస్తులను ధరించాలి.

జాతకంలో శుక్రుడు బలహీనంగా ఉన్నాడా.. ఆర్థిక ఇబ్బందులా.. ఈ పరిహారాలు చేసి చూడండి

హిందూమతంలో సంపదకు దేవత అయిన లక్ష్మీ దేవిని, సంపద శ్రేయస్సుకు కారణమైన శుక్రుడిని పూజించడానికి శుక్రవారం చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఎవరి జాతకంలో శుక్రుడు శు భ స్థానంలో ఉంటాడో వారు అన్ని రకాల ఆనందాలను పొందుతారని నమ్ముతారు. అంతేకాదు శుక్రుడు శుభస్థానంలో ఉంటె ఎప్పుడూ డబ్బు కొరత ఉండదు. అదే సమయంలో ఎవరి జాతకంలో శుక్రుడు బలహీనంగా ఉంటే.. ఆ వ్యక్తి ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటారు. జీవితంలో అన్ని రకాల సమస్యలను ఎదుర్కొంటారు. కనుక మీ జాతకంలో శుక్రుడు కష్టాలకు కారణం అవుతున్నట్లయితే ఈ సులభమైన పరిహారాలు చేసి చూడండి..

ఎవరి జాతకంలోనైనా శుక్రుడు బలహీనంగా ఉన్నట్లయితే శుక్రవారం రోజున వీలైనంత వరకు శుభ్రమైన తెలుపు రంగు దుస్తులను ధరించాలి. జ్యోతిష్య శాస్త్రంలో ఏ గ్రహమైనా అశుభాలను కలిగిస్తుంటే.. వాటిని తొలగించడానికి, శుభాలను పొందడానికి అన్ని పరిష్కారాల కోసం మంత్రాలను పఠించడం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.అటువంటి పరిస్థితిలో శుక్ర గ్రహం శుభాన్ని పొందడానికి ముఖ్యంగా ప్రతి శుక్రవారం పూజ సమయంలో " శ్రీ ద్రాం ద్రీం ద్రౌం సః శుక్రాయ నమః " అనే మంత్రాన్ని జపించండి.

శుక్రుడి శుభాలను ఇవ్వడానికి శుక్రవారం కొన్ని వస్తువులను దానం చేయడం చాలా ఫలవంతంగా పరిగణించబడుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ రోజు వీలైతే తెల్లని వస్త్రాలు, పంచదార, పాలు, పంచదార మిఠాయి, అన్నం, నెయ్యి మొదలైన వాటిని అవసరమైన వారికి దానం చేయండి.

## మీ చుట్టూ ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా ఆ ఇంటిపై లక్ష్మీదేవి అనుగ్రహం..

### - వీటిని పొరపాటున కూడా నిర్లక్ష్యం చేయవద్దు..



లక్ష్మీదేవి సిరిసంపదలకు అధిదేవతగా పరిగణించబడుతుంది. అంతేకాదు సనాతన ధర్మంలో విష్ణువుతో పాటు లక్ష్మీదేవిని పూజించే సంప్రదాయం ఉంది. అంతే కాదు అన్ని శుభకార్యాల్లో గణేశుడితో పాటు లక్ష్మీదేవిని పూజించడం తప్పనిసరి. మత విశ్వాసాల ప్రకారం లక్ష్మీ దేవిని ఎప్పుడైనా కోపానికి గురైతే ఆమెను శాంతింపజేయడానికి కొన్ని ఆస్ట్రో చిట్కాలున్నాయి. జ్యోతిషశాస్త్రంలో లక్ష్మీ దేవిని ప్రసన్నం చేసుకోవడానికి అనేక మార్గాలు పేర్కొనబడ్డాయి.

లక్ష్మీదేవి సంతోషపడితే.. ఆమె ఆ ఇంట్లోకి అడుగు పెట్టనున్నదని తెలిపే కొన్ని సంకేతాలు కనిపిస్తాయని జ్యోతిష్య శాస్త్రంలో ప్రస్తావించబడ్డాయి. అవును లక్ష్మీదేవి రాకకు ముందు కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. మీరు కూడా ఈ సంకేతాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయవద్దు. ఎందుకంటే లక్ష్మి దేవి అడుగుతో ఆ ఇంట్లో సుఖ సంతోషాలు సిరి సంపదలు ఉంటాయి. ఆర్థిక ఇబ్బందులు ఏర్పడవు. ఈ రోజు ఆ అదృష్ట సంకేతాల గురించి తెలుసుకుందాం..

**గుడ్లగూబ ఆకస్మిక ప్రదర్శన:** గుడ్లగూబను లక్ష్మీదేవి వాహనంగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితిలో మీరు అకస్మాత్తుగా గుడ్లగూబను చూసినట్లయితే అది శు భప్రదంగా పరిగణించబడుతుంది. త్వరలో ఆర్థిక లాభాలతో సంతోషం కూడా కలుగుతుందని అర్థం.

**నిద్ర లేచిన వెంటనే:** జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మీరు ఉదయం నిద్రలేచి ఎవరైనా తుడుచుకోవడం చూస్తే, అది కూడా శుభసూచకంగా పరిగణించబడుతుంది. మీరు త్వరలో ఆర్థిక ప్రయోజనాలను పొందబోతున్నారని, లక్ష్మీ దేవి అనుగ్రహం కలుగుతుందని అర్థం.

**పక్షి గూడు**: జ్యోతిష్య శాస్త్రం ప్రకారం పావురం తప్ప మరేదైనా పక్షి మీ ఇంట్లో గూడు కట్టుకుని గుడ్లు పెడితే అది కూడా చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. దీని అర్థం రాబోయే కాలంలో కొత్త ఆదాయ మార్గాలకు దారులు ఏర్పడనున్నాయని.. ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించగలుగుతారని విశ్వాసం.

**నల్ల చీమలు:** జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మీ ఇంటి ప్రధాన ద్వారంలో నల్ల చీమల గుంపు కనిపిస్తే అది కూడా శుభ సూచకంగా పరిగణించబడుతుంది. మత విశ్వాసాల ప్రకారం ఇది లక్ష్మీ దేవి ఆగమనానికి సంకేతం.

## ఈ ఆలయంలో ఎలుకలకు మొదటి నైవేద్యం



భారతదేశంలో అనేక మతపరమైన ప్రదేశాలు ఉన్నాయి. ఒక్కో ఆలయం, క్షేత్రానికి సబంధించి వాటి చరిత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుంది. అలాంటి ప్రదేశమే కర్ణిమాత మందిరం. ఈ పుణ్యక్షేత్రం దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ఎంతో ప్రసిద్ధి చెందింది. తన అందాలతో పర్యాటకుల మనసును ఆకర్షించడంలో రాజస్థాన్ ఎప్పుడూ ముందుంటుంది.. ప్రకృతి అందాలు, కళలు, రాయల్ లుక్‌తో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. అయితే వేసవిలో ఇక్కడికి రావాలంటేనే భయపడుతున్నారు. విపరీతమైన ఎండల కారణంగా ఇక్కడ నడవడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంది. అలాగే, రాజస్థాన్ దాని మతపరమైన ప్రదేశాలకు పర్యాటకులలో ప్రసిద్ధి చెందింది. ఇక్కడ ఎలుకతో సంబంధం ఉన్న ఆలయం ఒకటి ఉంది.అవును, కర్ణి మాత ఆలయం రాజస్థాన్‌లోని బికనీర్‌లో ఉంది. దీని ప్రత్యేకత ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే..ఈ ఆలయంలో భగవంతుడి కంటే ముందుగా ఎలుకలకు నైవేద్యం పెడతారు. ఇక అవి తినగా మిగిలిన ఆహారం మాత్రమే భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ఇలాంటి విచిత్ర ఆచారం ఉన్న ఆలయం రాజస్థాన్‌లోని బికనీర్‌లోని కర్ణి మాత ఆలయం..ఇది ఎప్పుడూ పర్యాటకుల రద్దీతో చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం కర్ణి దేవికి అంకితం చేయబడింది. ఎలుకల కారణంగా దేశవ్యాప్తంగా ఈ ఆలయం బాగా ప్రాచుర్యం పొందింది. ఇక్కడ ఎలుకలను భక్తులకు ప్రసాదంగా అందజేస్తారు. అయితే ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలుసుకుందాం.అవును, కర్ణి మాత ఆలయాన్ని 20వ శతాబ్దంలో బికనీర్ మహారాజా గంగా సింగ్ నిర్మించారు. ఈ ఆలయం చాలా అందంగా ఉంటుంది. ఈ ఆలయం ప్రధాన ద్వారం వెండితో చేయబడింది. కర్ణి మాత కోసం బంగారు గోపురం నిర్మించారు. ఈ ఆలయ ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ 20 వేలకు పైగా ఎలుకలు తిరుగుతుంటాయి. వాటికి పూజలు చేసిన తర్వాత నైవేద్యాలు సమర్పిస్తారు భక్తులు. అంతేకాదు ఇక్కడ కొన్ని తెల్ల ఎలుకలు కూడా కనిపిస్తాయి. ఈ ఎలుకలను దేవాలయంలో చూడటం చాలా శుభప్రదంగా భావిస్తారు. ఈ ఎలుకలను భక్తులు కాబా అని కూడా పిలుస్తారు. అంతేకాదు..ఈ ఆలయంలో ఎలుకల వెండి విగ్రహాలను పూజిస్తారు.

## దసరా ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఇంద్రకీలాద్రి..



ఈ ఏడాది దేవి నవరాత్రులు అక్టోబర్ 15 నా నుండి ప్రారంభం కానున్నాయి. ఈ దేవి నవరాత్రుల్లో తొమ్మది రోజుల్లో తొమ్మిది అలంకారాల్లో దుర్గమ్మ భక్తులకు దర్శనం ఇస్తారు. మొదటి రోజు స్నాపనభిషేకం ప్రత్యేక అలంకారం, పూజ కార్యక్రమం అనంతరం బాలాత్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ దర్శనం ఇవ్వనున్నారు. నవరాత్రుల్లో రెండో రోజు 16 న గాయత్రీ దేవిగా, మూడో రోజు 17 న అన్నపూర్ణ దేవిగా అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఇక నవరాత్రుల్లో నాల్గో రోజు 18వ తేదీన మహాలక్ష్మి దేవిగా, ఐదో రోజు 19 న లలితా త్రిపుర సుందరి దేవిగా కొలువుదీరనున్నారు. నవరాత్రుల్లో ఆరవ రోజు మూలా నక్షత్రంలో దుర్గమ్మ 20 న సరస్వతి దేవిగా, ఏడవ రోజు 21వ తేదీన కనక దుర్గ దేవిగా, ఎనిమిదవ రోజు 22 న మహిషాశుర మర్దినిగా, నవరాత్రుల్లో చివరి రోజు 23 న రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు కానక దుర్గమ్మ దర్శనం ఇవ్వనున్నారు. ఒక్క మొదటి రోజు మాత్రం అమ్మవారి స్వప్నాభిషేకం అనంతరం ఉదయం 9 గంటల తర్వాత అమ్మవారి దర్శనాలు ప్రారంభం అవుతాయి. రాత్రి 10 గంటల వరకు భక్తులు దుర్గమ్మను దర్శించుకునే వీలుని కల్పించనున్నారు. మిగతా రోజుల్లో తెల్లవారు జామున 4 గంటల నుండే దర్శనాలు ప్రారంభంకానున్నాయి. భక్తుల రద్దీ దృష్ట్యా మూలా నక్షత్రం రోజైన 20 వ తేదీన సరస్వతి అలంకారంలో ఉన్న అమ్మవారిని తెల్లవారు జామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శించుకోవచ్చు. 23 వ తేదీ విజయదశమి రోజున 10:30లకు పూర్ణాహుతితో దేవి నవరాత్రులు ముగుస్తాయి.

## శమీ ఆకులు, పువ్వులతో శివయ్యను ఈ విధంగా పూజించండి.. జంగమయ్య అనుగ్రహం మీ సొంతం..

శనీశ్వరుడికి ఇష్టమైన వృక్షం జమ్మి చెట్టు. కనుకనే దీనిని దేవవృక్ష అంటారు. శమీ ఆకులను శివుడు, శనీశ్వరుడు, గణేశునికి సమర్పిస్తారు. అంతేకాదు జమ్మి ఆకులతో చేసే పూజతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వాస్తు శాస్త్రంలో పేర్కొంది. శమీ పుష్పంతో చేసే కొన్ని సులువైన నివారణలతో అనేక ప్రయోజనాలు పొందవచ్చు. ఉద్యోగం పొందవచ్చు.. కష్టాలన్నింటినీ తొలగిస్తుందని విశ్వాసం..

**శమీ ఆకులు, పువ్వులతో శివయ్యను ఈ విధంగా పూజించండి.. జంగమయ్య అనుగ్రహం మీ సొంతం..**

శమీ వృక్షం లేదా జమ్మి చెట్టు హిందువులకు అత్యంత పవిత్రమైన చెట్టు. పూజలో అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉంది. వినాయక చవితి రోజున మాత్రమే కాదు శివుడి పూజలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో కూడా శమీ ఆకులను ఉపయోగిస్తారు. శమీ ఆకులు, పువ్వులంటే శివునికి చాలా ఇష్టం. శనీశ్వరుడికి ఇష్టమైన వృక్షం జమ్మి చెట్టు. కనుకనే దీనిని దేవవృక్ష అంటారు. శమీ ఆకులను శివుడు, శనీశ్వరుడు, గణేశునికి సమర్పిస్తారు. అంతేకాదు జమ్మి ఆకులతో చేసే పూజతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వాస్తు శాస్త్రంలో పేర్కొంది. శమీ పుష్పంతో చేసే కొన్ని సులువైన నివారణలతో అనేక ప్రయోజనాలు పొందవచ్చు. ఉద్యోగం పొందవచ్చు.. కష్టాలన్నింటినీ తొలగిస్తుందని విశ్వాసం..

**ఉద్యోగం కోసం శమీ పుష్పంతో జ్యోతిష్య పరిహారాలు**

ఎవరైనా ఉద్యోగం కోల్పోయినా లేదా చాలా కాలంగా నిరుద్యోగిగా ఉన్నట్లయితే.. వారు శమీ పుష్పంతో శివుడిని పూజ చేయాలి. శనివారం జమ్మి పుష్పం తో చేసే పూజ ఫలవంతం అయితే.. అదే శ్రావణ శనివారం ఈ పరిహారం చేస్తే అత్యంత ఫలవంతం.. లేదంటే శివుడికి ఇష్టమైన సోమవారం చేస్తే



ప్రయోజనం కలుగుతుంది.కష్టాలు, బాధలను తొలగించుకోవడానికి ఎవరైనా విపరీతమైన బాధలు కష్టాలతో ఇబ్బంది పడుతుంటే శివయ్యను ఆశ్రయించండి. భోళాశంకరుడిని ఏడు జమ్మి పువ్వులను సమర్పించి పూజ, అభిషేకాలు చేయండి.

ఈ పరిహారాన్ని ప్రదోష కాలంలో ప్రతిరోజూ చేయండి. అంతేకాదు సోమవారం, ప్రదోషం, శివరాత్రి, సోమవారం వచ్చే అష్టమి తిథి మొదలైన రోజుల్లో ఈ పరిహారాన్ని చేయడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

సత్యమేవ జయతే



# వీణాధరి నిర్ణయం



పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, “రాజా, చేపట్టిన కార్యం సాధించి తీరాలన్న పట్టుదలతో, అర్ధరాత్రి వేల ఈ స్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు నిన్ను గురించి ఒక శంక కలుగుతున్నది. అదేమంటే %--% అసలు నువ్వు సాధించదలచిన కార్యం ఏమిటి? అది నీ శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేదా? లేక నలుగురిలో నిన్ను అవమానమూ, అపహాస్యాలపాలు చేసేదా? ఎందుకంటే, ఎవరూ తమ స్థాయికి మించిన పనులకు పూసుకోరాదని అనుభవజ్ఞులు చెబుతుంటారు. వారి మాటల్లోని వాస్తవాన్ని నిరూపించేందుకు ఉదాహరణగా, వీనాధరి అనే ఒక యువతి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను,” అంటూ ఇలా చెప్పా సాగాడు. చంద్రశిలా రాజ్యలో రాజయ్యా అనే పేదరైతు ఉండేవాడు. అతడి భార్య కామాక్షి. వాళ్లకు చాలా కాలం గడిచేక, ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ శిశువును చూసి అందరూ అద్భుతం చెందారు. ఆ శిశువు కనుముక్కు తీరుతోపాటు శరీరం మేలిని బంగారంతో తులతూగేలా వుంది. అటువంటి అందాలరాశి తన కుమార్తె అయినందుకు రాజయ్య సంతోషించి, ఆమెకు వీణాధరి అని పేరు పెట్టుకున్నాడు. అలా నెలలు, సంవత్సరాలూ గడిచి పోతూ, వీణాధరి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమె సౌందర్యం మరింత వికసించ సాగింది. అమ్మలక్కలు ఆమెతో, “నీ అద్భుత సౌందర్యం చూసి, ఏ రాజకుమారుదో నిన్ను వివాహమాడుతాడు!” అని హాస్యమాడుతూ వుండేవారు. ఈ విధంగా వీణాధరి మనస్సులో తన వంటి అందగత్తెకు సరిజోడు ఏ రాజకుమారుదో తప్ప సామాన్యుడు కాదనే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది. రాజయ్య మిత్రుడు చంద్రయ్యకు సివుడనే కొడుకున్నాడు. వీణాధరి పుట్టినప్పతినించి చద్రయ్య, రాజయ్యతో, “నీ కూతుర్ని నా కోడలుగా చేసుకుంటాను!” అంటూ ఉండేవాడు. వీణాధరి, శివుడు యుక్తివయస్కులయ్యారు. ఒకనాడు, వీనాధరితో, “వీణా! నా మనసులోని మాట చెబుతున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నువ్వు ఒప్పుకుంటే మన పల్లి జరిగేలా చేస్తాను,” అన్నాడు. అందుకు వెంటనే వీణాధరి, “ నిన్ను పెల్లాడాలన్న కోరిక నాకేమాత్రం లేదు.” అన్నది. ఆ మాటకు శివుడు నొచ్చుకుని, “ఇందులో బలవంతం ఏమి లేదు. నేను మాత్రం నిన్ను తప్ప ఎవ్వరిని పెళ్ళాడను.” అన్నాడు. ఆ జవాబుకు వీణాధరి మౌనంగా ఊరుకున్నది. తనవంటి సామాన్యురాలు రాకుమారుడిని వివాహమాడి రాణివాసం చేయడానికి అసాధారణమైన సౌందర్యమే కాక, మంచి వేషభాషలు, నడవడిక కూడా అవసరం అని, ఆమె ఆలోచించింది. ఇందుకుగాను, కొంత కాలం మహారాణికి పరిచారికగా వుంది, అనుభవం గడించడం అవసరం అనుకుంది. వీణాధరి స్నేహితురాలిన పద్మదీపిక అనే యువతి, మహారాణి చంద్రావతి వద్ద పరిచారికగా పనిచేస్తున్నది. ఆమె ద్వారా, వీణాధరి మాహారాణి వద్ద పరిచారికగా ఆశ్రయం సంపాదించింది. ఒక సారి మహారాణి వద్దకు ఒక చిత్రకారుడు వచ్చి, “మహారాణి! నేనొక చిర్తపటం తయారుచేసి, తమకు కానుకగా తెచ్చాను” అన్నాడు. వీణాధరి ఆ చిత్రపటాన్ని అందుకుని, మహారాణికి ఇచ్చింది. ఆ చిత్రపటంలో అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతంగా చిత్రిన్చాబడ్డాడు. ఆ చిత్రంలోని రంగులు మేలవిమ్పుకు ముగ్ధురాలైన చంద్రావతి, చిత్రకారుడికి వేయి వరహాలు బహుమతిగా ఇచ్చింది. తర్వాత ఆమె వీనాధరిని దగ్గరికి పిలిచి, “ఎలా వుంది చిత్రపటం?” అని అడిగింది. అందుకు వీణాధరి, “రోజు చూసే సూర్యుడే గదా! అందులో విసేశామేమున్నది. ఏమైనా, దీనికి వేయి వరహాల బహుమతి చాలా ఎక్కువనుకుంటాను.” అని జవాబిచ్చింది. ఆ మాటకు మహారాణి నవ్వి, “వీణా, భగవంతుడు నీకు అందమైన రూపం ఇచ్చాదేగాని, కళాహృదయం ఇవ్వలేదు. సరే ఇచ్చే బహుమానం మా స్థాయికి తగినట్లున్దాలన్న సంగతి నువ్వేరగావా?” అన్నది. ఒక రోజు మహారాణి, మహారాజూ తమ మందిరంలో కూర్చుని వుండగా, వీణాధరి వింజామర వీస్తున్నది. అప్పుడు ఒక గూఢచారి అక్కడికి వచ్చి, “మహారాజా! వైదేహిరాజు మన రాజ్యంపై దాడి చేయడానికి సైన్యాన్ని సమాయుత్త పరిచాడు. అది ఏ క్షణాన అయినా జరగవచ్చు” అని చెప్పి వెళ్ళిపోయాడు. యుద్ధవార్త వినగానే వీణాధరి భయంతో పంపిస్తూ, వింజామార వీచడం మరిచిపోయింది. మహారాణి మాత్రం నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది. మహారాజు, ఆమెతో, “శక్తిసింహుడు దాడి చేయవచ్చు గాని, అది అకస్మాత్తుగా మాత్రం కాదు. అతడు దాటవలసిన స్వర్ణముఖి నడీ తీరాన మన సైన్యం తగు జాగ్రత్తలోనే వుంది!” అని వీణాధరి కేసి తల తిప్పి చూసి, “అంతః పురంలోని వాళ్ళే యుద్ధవార్త విని ఇంతగా భయపడిపోతే, ఇక సామాన్యులు మాటేమిటి? ధైర్యంగా వుండడం నేర్చుకో.” అన్నాడు. ఒక నాడు రాణి చంద్రావతి వనవిహారానికి బయలుదేరింది. ఆమెతో పాటు పరిచారికలందరూ బయలుదేరారు. అయితే, వీణాధరి మాత్రం శిరోవేదన నెపం పెట్టి తప్పించుకున్నది. అందుకు కారణం మహారాణి లేనప్పుడు, ఆమె నగలు అలంకరించుకుని, అద్దంలో చూసుకోవాలన్న కోరిక, వీనాదరికి చాలా కాలంగా వున్నది. మహారాణి వనవిహారానికి వెళ్ళగానే వీణాధరి, ఆమె పట్టువస్త్రాలు, నగలు ధరించి, అద్దం ముంది నిలబడింది. అంతలో ఒక యువకుడు, అక్కడికి వచ్చాడు. అతడు వీణాధరి సౌందర్యానికి అబ్బురపాటు చెంది, “సుందరీ! ఎవరు నువ్వు?” అని ప్రశ్నించాడు. సాధారణమైన దుస్తులు ధరించివున్న, ఆ యువకుణ్ణి చూసి వీణాధరి, అతణ్ణి ఆటపట్టిన్చాలనుకుని, “నేను శక్తిపురి రాజ్య యువరాణిని. ఈ రాజ్యం మహారాణి ఆహ్వానం పంపగా విందుకు వచ్చాను” అన్నది హుందాగా. అందుకు యువకుడు, “నేను రాజ్యం యువరాజు విజయదీపుడిని. విద్యాభ్యాసం ముగించుకుని, ఇప్పుడే గురుకులం నుంచి వస్తున్నాను. నీ సౌందర్యం నన్ను దిగ్భ్రాంతుదిని చేసింది. నీకు సమ్మతమైతే, పెద్దల అంగీకారంతో మన వివాహము జరిగేలా చూస్తాను,” అన్నాడు. ఇది విని వీణాధరి, తను పరిహాసమాదించిన యువకుడు సాక్షాత్తు యువరాజేనని గ్రహించింది. మరుక్షణం ఆమె విజయదీపుడి పాదాలకు నమస్కరించింది. “యువరాజులు క్షమించాలి! నేను మహారాణి పరిచారికను. మహారాణి ఆభరణాలు ధరించి చూసుకోవాలన్న చిత్తచాన్చాల్యముతోనూ, మీరెవరో తెలియక తప్పుగా ప్రవర్తించాను. నా తప్పు క్షమించండి!” అని వేడుకున్నది. నిజం తెలుసుకున్న విజయదీపుడు చిరునవ్వుతో, “భయపడకు! నేను మట్టిలోని మాణిక్యం విలువ గ్రహించాలనేగాని కాలదన్నిపోను. నువ్వు పరిచారికవైనా, పరిణయమాడ దలిచాను.” అన్నాడు. ఆ మాటలతో తేరుకున్న వీణాధరి, “యువరాజా! మిమ్మల్ని ఒక చిన్న ప్రశ్న అడుగుతాను. నేను వివాహానికి సమాతిన్చాకపోతే, ఏం చేస్తారు?” అన్నది. ఆ ప్రశ్నకు విజయదీపుడు ఎంతగానో ఆశ్చర్యపోయాడు. “యువరాజంత వాణ్ణి అడిగితె, ఏ యువతి కాదనగలదు? నువ్వు అంగీకరించకపోతే, అందుకు కారణం నువ్వు వట్టి ఆహాన్కారివైన అయి వుండాలి, లేదా మూరు?రాలైనా అయి వుండాలి. అలా అయిన పక్షంలో నేను, నిన్ను మించిన అందగత్తెను వివాహమాదగాలను.” అన్నాడు. ఆ వెంటనే వీణాధరి, “క్షమించండి, యువరాజా! నేను మిమ్మల్ని వివాహమాడలేను. కారణం, వివాహం మరొకరితో, ఏనాడో నిశ్చయమైపోయింది.” అని అక్కడ నుంచి బయలుదేరి, గ్రామచేరి, తనను ప్రేమించిన శివుణ్ణి వివాహమాడింది. బేతాళుడు ఈ కథ చెప్పి, “రాజా, వీణాధరి చిన్నప్పటి నుంచీ రాజకుమారుడిని వివాహమాడాలని కలలు కన్నది కదా! ఆ కళలు నిజమవుతున్న క్షణంలో, చేజేతులా జారవిడుచుకోవడానికి కారణం ఏమిటి? తను ఒక దేశం రాణి కావడానికి అనర్హురాలని గ్రహించడం వల్లనా? మహారాణి, ఆమెలో కళాహృదయం లేదని చిన్నగా మందలించింది. మహారాజు, ఆమెకు ధైర్యంగా వుండడం నేర్చుకోవాలని గట్టిగానే చెప్పాడు. ఇది జరిగాక, వీణాధరి తన స్థాయికి, శక్తిసామర్థ్యాలకు మించిన కార్యం సాధించావూనానని గ్రహించి ఉంటుందా? ఈ సందేహాలకు సమాధానము తెలిసి కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది.” అన్నాడు. దానికి విక్రమార్కుడు, “వీణాధరి, యువరాజును తిరస్కరించడానికి అవేవీ కారణాలు కావు. ఆమె తను కన్నా కళలు వాస్తవం చేసుకున్నాక, ఇక స్థాయి, శక్తిసామర్థ్యాలు ప్రసక్తే వుండదు. ఆమె, యువరాజును అడిగిన ప్రశ్నకు ఆటను ఇచ్చిన జవాబే, ఆమె అతణ్ణి వివాహమాడ నిరాకరించడానికి ముఖ్య కారణం. వీణాధరి తనతో వివాహమంగీకరించాకపోతే %--% ఆమెను మించిన మరొక అందగత్తెను వివాహమాదగాలనన్నాడు, యువరాజు. దీని అర్థమేమిటంటే %--% ఏదో ఒకనాడు వీనధరిని మించిన సౌందర్యవతి కంట బడితే, యువరాజు ఆమెను భార్యగా చేసుకోగలదు. అప్పుడు వీణాధరి పరిస్థితి హీనమైపోతుంది. ఇది ఆలోచించే, ఆమె తన పగటికలలకు స్వస్తి చెప్పి, తననేన్తగానో ప్రేమిస్తున్న, తండ్రి స్నేహితుడి కొడుకైనా శివుణ్ణి వివాహమాడింది.” అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరి చెట్టెక్కాడు.





## షార్క్ విశేషాలివి!



షార్క్ శరీరంలో ఒక్క ఎముక కూడా ఉండదు. ఎముకల గూడుకు బదులుగా కార్టిలేజ్‌తో శరీరం నిర్మితమై ఉంటుంది. షార్క్‌లు చాలా దృఢమైనవి. ఇతర జీవులతో పోలిస్తే ఇవి వాటి ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తాయి. యాంటీ కేన్సర్ ఔషధాల తయారీలో షార్క్ కార్టిలేజ్ ఉపయోగపడుతుందేమోనని శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. షార్క్‌లు 25 ఏళ్ల పాటు జీవిస్తాయి. కొన్ని రకాల షార్క్‌లు మాత్రం వందేళ్ల వరకు జీవిస్తాయని పరిశోధకులు అంటున్నారు. ఇవి గంటలకు 20 నుంచి 40 మైళ్ల వేగంతో ఈదుతాయి. షార్క్‌లు ఎప్పుడూ కదులుతూనే ఉంటాయి. ఒకవేళ కదలకుండా ఉంటే అవి నీటిలో మునిగిపోతాయి. షార్క్‌లు నిద్రపోవు. ఒకవేళ నిద్రపోతున్నట్టు కనిపిస్తే అవి విశ్రాంతి తీసుకుంటున్నట్టుగా భావించాలి. అంతేకానీ అది నిద్ర కాదు. షార్క్ దంతం ఊడిపోతే, ఆ ప్రదేశంలో కొత్త దంతం వస్తుంది. ప్రతి ఎనిమిది రోజులకు వీటికి కొత్త దంతం వస్తూ ఉంటుంది. ఒక షార్క్ జీవితకాలంలో 30 వేల దంతాలు వస్తాయని అంచనా. నీటిలో వచ్చే వైబ్రేషన్స్‌ను షార్క్‌లు సులభంగా పసిగడతాయి. కొన్ని వందల అడుగుల దూరం నుంచే ఇతర జంతువుల జాడను కూడా ఇవి గుర్తిస్తాయి. షార్క్‌లకు ఈదడానికి చాలా తక్కువ శక్తి సరిపోతుంది. షార్క్ ఒకసారి అధిక మొత్తంలో ఆహారం తీసుకుంటే, తరువాత మూడు నెలల పాటు ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఉండగలదు.

## అత్యధిక ఉష్ణోగ్రత నమోదయేది ఇక్కడే!




భూమిపై అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతం ఎక్కడుందో తెలుసా? అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న డెత్ వ్యాలీ నేషనల్ పార్క్‌లో. ఆ ప్రాంతం విశేషాలివి...

మన దగ్గర వేసవికాలం మే నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. ఆ ఎండకే మనం అల్లాడిపోతుంటాం. అలాంటిది డెత్ వ్యాలీ నేషనల్ పార్క్‌లో ఒళ్లు కాలిపోయేంత వేడి ఉంటుంది. ఇక్కడ 55 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇప్పటి వరకు భూమిపై ఎక్కువ ఉష్ణోగ్రత నమోదయింది ఈ ప్రాంతంలోనే. దాంతో ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారు. ఇక్కడ సెల్ఫీలు తీసుకోవడానికి పోటీపడుతుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన డిజిటల్ థర్మామీటర్ దగ్గర కార్లలో ఏసీ వేసుకుని కూర్చుంటారు. అత్యధిక ఉష్ణోగ్రత చూపించగానే పరుగున వెళ్లి సెల్ఫీలు దిగుతారు. ఈ ప్రాంతంలో సగటు ఉష్ణోగ్రత కూడా ఎక్కువే ఉంటాయి.

## అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం!



ఆ దేశంలో అర్ధరాత్రి సూర్యుడు ఉదయిస్తాడు. ఏటా నోబెల్ శాంతి బహుమతి ప్రదానం ఆ దేశంలోనే జరుగుతుంది. ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉన్న నార్వే దేశ విశేషాలు ఇవి...

యూరప్ ఖండంలో ఉన్న ఈ దేశాన్ని అధికారికంగా ‘కింగ్‌డమ్ ఆఫ్ నార్వే’ అని పిలుస్తారు. ఈ దేశ రాజధాని ఓస్లో. దేశంలో అతి పెద్ద నగరం కూడా ఇదే. ప్రపంచంలో ఖరీదైన నగరాల్లో ఇది నాలుగో స్థానంలో ఉంది. ఈ దేశానికి ‘అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం’గా పేరుంది. మే చివరి నుంచి జూలై చివరి వరకు రోజులో దాదాపు 20 గంటలు సూర్యకాంతి ఉంటుంది. ప్రపంచలో అతి పొడవైన రోడ్ టన్నెల్ నార్వేలోనే ఉంది. ఈ టన్నెల్ పొడవు 24.5 కి.మీ. ఈ టన్నెల్ నిర్మాణం కోసం 800 కోట్లు ఖర్చు చేశారు. వింటర్ ఒలింపిక్ గేమ్స్‌లో నార్వే క్రీడాకారులు అత్యధిక పతకాలు గెలుచుకొని సత్తా చాటుతుంటారు. ఏటా లండన్‌కు క్రిస్మస్ ట్రీ నార్వే నుంచే వెళుతుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సహాయం చేసినందుకు కృతజ్ఞతగా బ్రిటన్‌కు క్రిస్మస్ ట్రీని అందిస్తూ ఉంటుంది.

## వెయ్యేళ్ల నాటి దిగుడు బావి!



ఈ బావిని వెయ్యేళ్ల క్రితం నిర్మించారు. బావిలోకి దిగడానికి నిర్మించిన మెట్లు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. రాజస్థాన్‌లోని అభనేరి గ్రామంలో ఉన్న బావి విశేషాలు ఇవి. 8వ శతాబ్దంలో నికుంభ రాజ వంశీయుల పాలనలో ఈ బావి నిర్మాణం జరిగింది. ఈ బావి లోతు ఎంతో తెలుసా? 13 అంతస్థుల భవనాన్ని ఈ బావిలో పెడితే మునిగిపోతుంది. ఈ బావిలోకి దిగడానికి 3500 మెట్లు నిర్మించారు. ఈ బావిలోకి దిగడానికి మూడువైపులా మెట్లు నిర్మించారు. నాలుగో వైపు అందమైన మంటపాలు ఉన్నాయి. బావి సమీపంలోని రాజ నివాసం, ప్రదర్శనల కోసం ఏర్పాటు చేసిన వేదిక ఇప్పటికీ ఉన్నాయి. బావి సమీపంలోనే హర్షత్ మాత ఆలయం ఉంది. ఇక్కడికి వచ్చే భక్తులు బావిలోని నీటితో కాళ్లు, చేతులు శుభ్రం చేసుకున్నాకే ఆలయంలోకి వెళ్లే వారు. 10వ శతాబ్దంలో మహమ్మద్ గజినీ ఈ ఆలయాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికీ శిథిల ఆలయ ఆనవాళ్లు కనిపిస్తాయి. ప్రజలకు నీటి సరఫరా కోసం ఈ బావిని తవ్వించారు. తరువాత కాలంలో ఈ బావి నిరుపయోగంగా మారింది. అయితే ఈ బావిని చూడటం కోసం పర్యాటకులు వస్తుంటారు.